بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly **BADAR** Qadian

www.akhbarbadrqadian.in

సంపుటి: **7**

సంచిక : **7**

వార్షిక చందా 575/-రూ॥

**17 ఫిబ్రవరి, 2022 క్రీ, శ. 15 రజబ్ 1443 హి, ఖ. 17 తబ్లీఘ్, 1401 హి, శ.**


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَمَنۡ اَظۡلَمُ مِمَّنِ افۡتَرٰی

عَلَی اللّٰہِ کَذِبًا اَوۡ کَذَّبَ بِاٰیٰتِہٖ ؕ

اِنَّہٗ لَا یُفۡلِحُ الظّٰلِمُوۡنَ ○

**అనువాదం:** అల్లాహ్‌కు అబద్ధమును అంటగట్టిన వాడు లేదా అతని సూక్తులను నిరాకరించు వాని కంటే అన్యాయుడు ఎవడుండ గలడు. నిశ్చయముగా అన్యాయులు విజయమును పొందలేరు.

**(అన్ఆమ్: 22).**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ

وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## అహ్మదియ్య కేంద్రమైన ఖాదియాన్ దారుల్ అమాన్‌లో 126వ వార్షిక బహిరంగ సభల విజయవంతమైన, శుభప్రదమైన నిర్వాహణ.

**కోవిడ్ మహమ్మారి మనస్సులో దాగిన రాగద్వేశాలను దూరం చేయలేదు, అల్లాహ్ తాలా యొక్క ఈ హెచ్చరికల నుండి మానవుడు ఎలాంటి గుణపాఠంను నేర్చుకోలేదు. ఒకవేళ ఈ విధముగానే వ్యవహరిస్తున్నచో చాలా భయంకరమైన దుష్ఫలితాలు వెలువడుతాయి.**

---

**నేడు నేను ఇస్లాం యొక్క శాంతియుత కొన్ని బోధనలు మీముందుప్రస్తావించెదను. ఒకవేళ అందుకు అనుగుణముగా నడుచుకున్నచో ఈ ప్రపంచమే శాంతి సామరస్యతలకు నిలయంగా మారుతుంది.**

---

**ఒక ధర్మము వారు మరొకరి ధర్మ స్థాపకులను అసత్యులని ప్రకటిస్తూ వారిపై ఆరోపణలు చేయకూడ దని ఇస్లాం నేర్పుతున్నది. ●ఇతర మతాలన్ని అసత్యమైవని ఇస్లాం ప్రకటించడం లేదు. ●అన్ని మతాలలో ఒక అవతారపురుషుడు అవతరించాడని ఇస్లాం తెల్పుతుంది. ●పవిత్ర ఖుర్ఆన్‌లో ఉన్నటు వంటి వ ఇన్ మిన్ ఉమ్మతిన్ ఇల్లా ఖలాఫిహా నజీరున్ కు అనుగుణముగా ప్రతి ముసల్మానుడు హజ్రత్ ఏసు క్రీస్తును, హజ్రత్ మూసా (అ) అదే విధముగా హైందవులు అవతారులనుకూడ గౌరవిస్తుంటాడు. ● ధర్మాన్మి విశ్వసించువారిని, ఆ ధర్మ అవతారులను గౌరవించండి అని ఇస్లాం బోధిస్తుంది.**

**●ఇస్లాం ఒక ఉగ్రవాద మతం అని, ప్రారంభ కాలంలో ప్రజలను బలవంతముగా ముసల్మానులుగా మార్చారు అనే ఒక తప్పుడు భావనలు ఇస్లాం ధర్మ విషయంలో గలవు. కాని ఇస్లాం ఆయా భావనలను ఖండిస్తుంది. ●ప్రపంచీకులు స్వీకరించనందున ఇస్లాం ఎవరిని శిక్షించలేదు, ఒకనేడు ముసల్మానులు ఈ బోధనలకు అనుగుణముగా నడుచుకున్నచో ప్రపంచీకుల ఆసక్తి ఇస్లాం వెపు మళ్ళుతుంది.●సంస్కరణయే ద్వేయముగా ఉండాలి, శిక్షించడం వలన సంస్కరించబడుతాడా? లేకా క్షమించడం వలన సంస్కరించబడుతాడా? చూసుకోవాలి, కేవలం సంస్కరణయే ముఖ్యోద్దేశమై ఉండాలి. ●అన్ని రకాల వ్యవహారాలలో ఎదుటివారి హక్కులను దృష్టియందుంచు కోవాలని ఇస్లాం నేర్పుతుంది. ●గర్వించకూడదు, ఇతరులను చులకనగా చూడకుము, అవమానించకుము, గర్వితులకు ఎన్నడు ఉన్నతమైన స్థాయి లభించదు. వినమ్రతే నిజమైన నాయకత్వాన్ని అనుగ్రహిస్తుంది, ఈ నాయకత్వమే చాలా కాలం వరకు శాంతి, సామరస్యతలు స్థిరపడుటకు దోహదపడుతుంది.**

---

**జాల్సా శుభములను కూడ సభికులు తమ వెంటతీసుకవెళ్ళుదురుగాకా!, ఈ జల్సా కార్యక్రమాలను ఆలకించు ఉత్సాహాత, ఆసక్తి ప్రపంచీకులందరిలో కల్గుగాకా!, ఈ ఇస్లామీయ పవిత్రమైన బోధనల ఆధారముగా ఒక గుణాత్మకమైన మార్పును సృష్టించువారగుదురుగాకా!.**

---

**ముస్లిం టెలివిజన్ అహ్మదియ్య ఇంటర్నేష్నల్ ద్వారా సయ్యదినా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు సభీకులనుద్దేశించి చేసిన విశ్వాసభరిత జల్సా ముగింపు ప్రసంగం.**

¤కరోణ కారణంగా హుజూర్ అన్వర్ గారి మార్గదర్శకాల మేరకు మరియు ప్రభుత్వ ఆదేశాల మేరకు తక్కువ స్థాయిలోనే జల్సాను నిర్వహించడం జరిగింది. ¤కాని లైవ్ స్ట్రీమీంగ్ ద్వారా అహ్మదీయులందరు ప్రయోజనాన్ని పోందారు. లైవ్ స్ట్రీమింగ్ ద్వారా 1లక్ష6వేల 46మంది జల్సా కార్యాక్రమాలను వీక్షించారు, ఆలకించారు. ¤8 దేశాల నుండి ప్రాతినిధ్యం వహించారు. ¤దర్సుల్ ఖుర్ఆన్ మరియు దైవనామ స్మరణలతో నిండిన పరిసరాలు. ఉలమాల విశ్వాస భరితమైన ఉపన్యాసాలు. ¤దేశ 6 భాషలలో జల్సా కార్యక్రమాల అనువాదం. ¤జమాఅత్ సభ్యులకు అవగాహన కల్పించడం కోసం శిక్షణ భాగంలో తయారు చేయబడిన ఒక డాక్యూమెంటరీని కూడ చూపించడం జరిగింది. ¤వివాహ ప్రకటనలు. ¤ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా జల్సా ప్రసారాలు. ¤శాంతియుత వాతవరణంలో జల్సా కార్యామ్రాలన్నియు విజయవంతముగా పూర్తి గావించబడ్డాయి.

**( నివేధిక: మన్సూర్ అహ్మద్ మస్రూర్ (నివేదిక ఇంచార్జ్)**

(గత సంచిక తరువాత)

ముగింపు సమావేశం మరియు హుజూర్ అన్వర్ గారి విశ్వసనీయమైన ప్రసంగం.

ఈ రోజు జల్సా సాలాన ఖాదియాన్ యొక్క చివరి రోజు మరియు చివరి సమావేశం. ఈ ముగింపు కార్యక్రమము నుండి సయ్యదినా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ప్రసంగించనున్నారు. జల్సా ప్రాంగణంలో సభికులందరు నిశబ్ధముగా కూర్చొని హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి ప్రసంగం కోసం ఎదురు చూడ సాగారు. హుజూర్ అన్వర్ ప్రసంగం కంటే ముందు ఎం.టి.ఏ స్టూడియో లండన్ నుండి ఖాదియాన్ పవిత్ర నగరం మరియు జల్సా సాలానకు చెందిన కొన్ని అందమైన దృశ్యాలను ఒక డాక్యూమెంటరి రూపంలో చూపించారు. హజ్రత్ అమీరుల్ మోమినీన్ హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు అయివానే మస్రూర్, ఇస్లామాబాద్‌లో ఎం.టి.ఏ తరంగాల ద్వారా ప్రపంచ వ్యాప్తముగా ప్రసారమవుచున్న ఈ జల్సా ముగింపు కార్యక్రమానికి అధ్యక్షతను వహిస్తున్న ఆ సమయంలో ఈ జల్సా ఒక అంతర్జాతీయ జల్సా స్థాయిని చేరుకున్నది. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు భారత కాలమాణం ప్రకారం 4 గంటలకు అయివానే మస్రూర్ ఇస్లామాబాద్‌కు చేరుకున్నారు. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు సభికులందరికి, ప్రేక్షకులందరికి అస్సలాము అలైకుం వరహ్మతుల్లాహి వబర్కాతహు అనే బహుమానంను అందించారు.

కార్యక్రమపు ప్రారంభం ఖుర్ఆన్ కరీం యొక్క పారాయణంతో ప్రారంభించగా, మహ్మూద్ అహ్మద్ వర్ది గారు పారాయణం చేయు భాగ్యమును పొందారు. వారు ఆలే ఇమ్రాన్ యొక్క 20 నుండి 23 సూక్తులను పఠించి వాటి అనువాదంను చదివి వినిపించారు. ఆ


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

తరువాత ఉమర్ షరీఫ్ గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి పద్యం

ఇస్లాం సే నా బాగో రాహే హుదా యహి హై.
హై సోనే వాలే జాగో శంషు జ్జుహా యహి హై

కి చెందిన కొన్ని పంక్తులను మధుర స్వరంతో చదివి వినిపించారు.

సుమారు 4:15 నిమిషాలకు జల్సా సాలాన ఖాదియాన్ యొక్క శుభప్రదమైన ఆ ఘడియ రానే వచ్చింది. యు.కేలో ఎలుగెత్తిన ఉత్సాహాభరిత నినాదాల తరువాత హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ ప్రసంగాన్ని ప్రారంభించారు. తషహ్హుద్ తవూజ్ మరియు ఫాతిహా అధ్యాయం తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా ప్రసంగించారు:

నేడు ఖాదియాన్‌లో నిర్వహిస్తున్న జల్సా సాలాన యొక్క ముగింపు కార్యక్రమము. అదే విధముగా ఆఫ్రీకాలో లోని ఘని బసావూ లో కూడ జల్సా నిర్వహించబడుతుంది. తమను కూడ కార్యక్రమములో భాగస్వాములను చేయమని వారు కూడ అభ్యర్థించుకున్నారు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఇతర దేశాలలో కూడ జల్సాలు నిర్వహించబడుచున్నాయి. నిర్వహించబడును. కాని ఖాదియాన్ జల్సాతో పాటు వారి జల్సా కూడ నిర్వహించబడుతుంది కావున వారిని గూర్చి కూడ ప్రస్తావించాను.

హుజూర్ అన్వర్ గారు ఇలా తెలిపారు: ఇస్లాం బోధనలు తమ ఖచ్చితమైన బోధనలుగా ఉండడం వలన అవి అందమైన సమాజ నిర్మాణానికి కారణమయ్యే ఉన్నతమైన బోధనలని అర్థం చేసుకోవచ్చును. ఒకవేళ ఈ బోధనలను అనుసరించినచో అవి దేవునికి సమీపులను చేస్తాయి. ఆ సాన్నిహిత్యం వలన దేవుని ప్రీతిని పొందాలనే కోరిక మరియు ప్రయత్నం వలన ఒక స్వచ్ఛమైన ముసల్మానుడికి ఇతర వ్యక్తుల హక్కులను నెరవేర్చుటకు తగిన మార్గదర్శకం చేస్తాయి. ఇది అసాధారణమైన ఉదాహరణ. ఇతరుల హక్కులను నెరవేర్చడం వలన సమాజంలో ప్రశాంతత మరియు సామరస్యతలు నెలకొంటాయి. నేటి కాలంలో సమాజంలో ఏ విధముగా ప్రశాంతత మరియు సామరస్యతలను నెలకొల్పాలి అనే అంశంను గూర్చియే చర్చించు కుంటున్నారు.

హుజూర్ అన్వర్ మరల ఇలా తెలిపారు: కోవిడ్ మహమ్మారి ప్రజల మనస్సులో ఉన్నటు వంటి విధ్వేషాలను దూరం చేయలేక పోయింది. అల్లాహ్ తాలా యొక్క ఈ హెచ్చరికలతో మానవుడు ఎలాంటి గుణపాఠంను నేర్చుకోలేదు. ఒకవేళ ఈ విధముగానే ఇంకా కొనసాగినచో చాలా భయంకరమైన పరిస్థితులు ఎదురు కావచ్చును. మరల ఇలా తెలిపారు: నేడు నేను ఇస్లాం యొక్క శాంతియుత బోధనలను కొన్నింటిని మీ ముందు ప్రస్తావించుతాను. ఒకవేళ వీటిపై అనుసరించినచో ప్రపంచం శాంతికి నిలయంగా, సామరస్యతలకు ఆలయంగా నిలుస్తుంది.

మరల హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు: నిజానికి ప్రపంచం ధర్మానికి దూరమవుతున్నది. అయినా కూడ ఒక వర్గం మరొక వర్గంపై ఆరోపణలు చేస్తుంది. ఇక మతస్థులు ఇతర మతస్థుల స్థాపకులను చెడ్డవారని వారిపై ఆరోపణలు చేయకూడదని ఇస్లాం బోధిస్తుంది. ఇస్లాం చివరి ధర్మమని ఇస్లాంయే చెబుతుంది. అంతమాత్రమున ఇతర మతాలన్ని అసత్యమైనవి అని మాత్రం అనడం లేదు. ప్రతి జాతిలో ఒక అవతార పురుషుడు అవతరించాడు అని ఇస్లాం తెల్పుచున్నది. పవిత్ర ఖుర్ఆన్‌లోని ఈసూక్తి వ ఇన్ మిన్ ఉమ్మతిన్ ఇల్లా ఖలాఫిహా నజీరున్ ఆదేశం మేరకు ఒక ముసల్మానుడు హజ్రత్ ఈసా అలైహిస్సలాంను హజ్రత్ ముసా (అ) అదేవిధముగా హిందువుల అవతారులను కూడ గౌరవిస్తాడు.

మరల హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు: ప్రతి జాతిలో ఒక ప్రవక్త అవతరించాడు. ప్రారంభ కాలంలో అన్ని మతాలు సత్యం, సన్మార్గం అనే పునాధులపై స్థాపించబడ్డాయి. కాని కాలక్రమేణా ఆ బోధనలలో మార్పు చేర్పులు చోటు చేసుకున్నాయి. దేవుని అనుగ్రహం సర్వసాధారణం. అది అన్ని జాతుల వారికి, అన్ని దేశాల వారికి, అన్ని యుగాల వారికి అందుతుంది. ఏ జాతి, ఏ దేశం, ఏ కాలం కూడ ఆ అనుగ్రహం నుండి దూరముగా లేదు. ఇస్లాం తెల్పునదేమనగా ఏ ధర్మమును ఆచరించువారైన వారిని వారి ధర్మ స్థాపకులను గౌరవించాలని ఇస్లాం తెల్పుచున్నది.

ఓ అధికారులారా! ఓ అధినేతలారా! ఓ ధనికులారా! అల్లాహ్‌కు భయపడువారు, అతని సర్వ మార్గముల యందు నిజాయితిగ వ్యవహరించువారు మీలో కొందరే ఉన్నారు. మీలో అనేకులు ప్రాపంచిక అధికారముల కోసం, ప్రపంచ భోగభాగ్యాల కోసం ఎదురుచూస్తున్నారు. వాటి సాధనకై జీవిస్తున్నారు గాని, మరణంను ఏ మాత్రం గుర్తుంచుకోవడం లేదు. నమాజ్‌లు చేయకుండా, అల్లాహ్‌తో సంబంధము లేకుండా వ్యవహరించు ప్రతి శ్రీమంతుడిపై అతని సేవకుల, పరిచారకుల పాపభారము మోపబడును. మద్యపానము సేవించు ప్రతి సంపన్నుడి మెడకు అతనితో కలసి మధ్యం సేవించు అనుచరుల పాపభారము మోపబడును. ఓ బుద్దిమంతులారా! ఈ ప్రపంచము శాశ్వత స్థానము కాదు. మీరు నిలకడగా ఉంటూ, అన్ని రకాల అపసవ్య వ్యవహారములను వదిలి వేయుము. అన్ని రకాల మత్తు పదార్థములను వదిలి వేయుము. మద్యపానం, నల్లమందు, మత్తుమందు, గంజాయి, కల్లు మొదలైనవన్ని మానవున్ని నాశనం చేయును. అవి మెదడును చెరపి, చివరికి అంత మొందించును. కనుక మీరు వాటి నుండి దూరముండ గలరు. ప్రతి సంవత్సరము మత్తుకు బానిసలై మీ వంటి వారు కొన్ని వేల మంది ప్రాణాలు కోల్పోవడంను చూస్తూ కూడ మీరు ఆ పదార్థాలను ఎందుకు ఉపయోగిస్తున్నారో నాకు అర్థమవడం లేదు. ప్రళయ దినపు శిక్షలు అధికము. నిష్టాపరులుగా మారుము. మీ ఆయుష్య పెరుగవలెను. ఇందుకు అల్లాహ్ నుండి శుభములను పొందుము. అవసరాన్ని మించి విచ్చలవిడిగా జీవించడం కూడ శాపగ్రస్త జీవితమే అనబడుతుంది. హద్దులు మీరిన చెడు లక్షణాలతో, విచక్షణ రహితముగా జీవించడం కూడ శాపగ్రస్త జీవితమే అనబడుతుంది. ఒక యాచకుడిని అంతకంటే హీనుడిని ప్రశ్నించినట్లే ధనవంతులను కూడ దేవుని హక్కులు, అతని దాసుల హక్కుల విషయంలో ప్రశ్నించడం జరుగుతుంది. తాత్కాలిక జీవితమును నమ్మి అల్లాహ్‌కు పూర్తిగా దూరమైన వారెంతో దురదృష్టవంతులు. అల్లాహ్ నిషేదించిన వాటిని కూడ అవి నిషేదితాలు గాక అనుమతించబడిన వాటి వలే ఎంతో నిర్భయముగా తన కొరకు బాహాటముగా ఉపయోగించుకొనును. పైగా ఆగ్రహంతో ఒకరిని దూషించడం, మరొకరిని గాయపర్చడం, ఒకరిని హత్య చేయు వంటి వాటికి కూడ సిద్ధ పడును. కామోద్రేకములతో అతి నీచాతినీచముగా ప్రవర్తించెదరు. అయినా కూడ మృతి చెందు వరకు స్వచ్ఛమైన ఆనందమును పొందలేరు. ఓ మిత్రులారా! మీరు కొన్ని రోజుల కొరకే ఈ ప్రపంచానికి వచ్చారు. వాటిలో చాలా రోజులు గడిచిపోయాయి కూడ. కావున మీ దేవునికి ఆగ్రహాన్ని కల్గించకుము. మీచేత నిర్మించబడిన మీ మానవ ప్రభుత్వానికి మీపై కోపం వచ్చినచో అది మిమ్ములను నాశనము చేయవచ్చును. అలాంటప్పుడు మరి మీరు అల్లాహ్ ఆగ్రహం నుండి ఎలా తప్పించుకోగలవు? అని ఆలోచించరా!. ఒకవేళ మీరు అల్లాహ్ దృష్టిలో నిష్టాపరులైనచో మిమ్ములను ఎవ్వరు నాశనం చేయలేరు. స్వయముగా అతడే మిమ్ములను కాపాడును. మీ ప్రాణములు తీయాలని ఎదురు చూసే శత్రువులు కూడ మిమ్ము లోబర్చుకోలేరు. అలా కానిచో మీ ప్రాణాలను కాపాడువాడు మరెవ్వరు ఉండరు. అదే జరిగినచో మీరు శత్రువులకు భయపడుచు, కష్టనష్టాలలో చిక్కుకొని నిరాశజనకంగా జీవించవలసి వస్తుంది. అంతేగాకా మీ జీవితపు చివరి రోజులను కూడ ఎంతో చిరాకు పరాకుగా జీవించవలసి వస్తుంది. అల్లాహ్ సాన్నిహిత్యంను అవలంభించిన వారికే అల్లాహ్ అభయమును ఇచ్చును. కావున అల్లాహ్ వైపు పరుగెత్తుము. అతని పట్ల గల వైరుద్య ధోరణిని వీడుము. అతని హక్కులను చెల్లించు విషయంలో అశ్రద్ధ చూపించకుము. అతని దాసులకు నోటితో గాని, చేతులతో గాని అన్యాయము చేయకుము.కావున దేవుని ఆగ్రహావేశపు శిక్షలకు భయపడుము. ఇదే ముక్తి మార్గము. (మానవజాతిపై బల ప్రయోగం చేయువారు చివరికి బల ప్రయోగంతోనే నాశనమగును. అందుకోసమే అల్లాహ్ తాలా ఫాతిహా అధ్యాయములో యూదులకు మఘ్జూబ్ అలైహిం అని నామకరణం చేశాడు. ప్రళయ దినమున ప్రతి దోషి దేవుని ఆగ్రహానికి బలి అవుతాడని, కాని అన్యాయముగా ఈ ప్రపంచములో ఇతరులపై బల ప్రయోగం చేయువారు ఈ ప్రపంచంలోనే దైవాగ్రహానికి బలి అవుతారని పై విషయం సూచిస్తుంది. యూదులు ఈ ప్రపంచంలో దైవాగ్రహానికి గురినైట్లుగా క్రైస్తవులు గురి కాలేదు. అందుకే ఫాతిహా అధ్యాయములో వారికి జ్వాల్లీన్ అని నామకరణం చేయడం జరిగింది. జ్వాల్లీన్ అనే పదానికి రెండు అర్థాలు గలవు. ఒక మార్గభ్రష్టులు కావడం, రెండవది తప్పిపోవడం. నా దృష్టిలో ఇదొక భవిష్యవాణి. ఒక సమయంలో వీరు ఈ అసత్య ధర్మాన్ని వీడి, ఇస్లాంలో మమేకైపోతారు. అలా నెమ్మది నెమ్మదిగా వారి అన్యారాధన సిద్ధాంతాలను, నిరాధారమైన, సిగ్గుమాలిన ఆచారాలను వీడి నిష్టాపరులైన ముస్లిం యోగ్యులుగా పరివర్తనం చెందుతారు. మొత్తానికి ఫాతిహా అధ్యాయపు చివరలో ఉన్నటు వంటి జ్వాల్లీన్ పదానికి ఉన్నటు వంటి రెండవ అర్థం ప్రకారం అనగా ఒక వస్తువు మరొక వస్తువులో కలిసిపోవడంను చూసినచో రాబోవు కాలంలో క్రైస్తవుల ధార్మిక స్థితిని తెలియజేయు భవిష్యవాణి అని అర్థమవుతుంది.)

# జుమా ప్రసంగము

హజ్రత్ అబూబకర్ సిద్ధీఖ్ రజియల్లాహ్ తాలా అన్‌హు ప్రస్తావన కొనసాగు చున్నది.

ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరిస్తూ ప్రజలు సూర్ గుహ ఉన్నటు వంటి పర్వతం వద్దకు చేరుకన్నప్పుడు అన్వేషకుడు ఇలా అన్నాడు. ఈ అడుగుల తరువాత వారు ఇద్దరు ఎక్కడ అడుగులు వేశారు అనే విషయం నాకు అర్థం కావడంలేదు. వారు ఆ గుహకు అతి సమీపంనకు చేరుకున్నప్పుడు ఆ అన్వేషకుడు ఇలా అన్నాడు. దేవుని ప్రమాణం! మీరు ఎవరి కోసం అన్వేషిస్తూ ఇక్కడికి వచ్చారో వారు ఇక్కడి నుండి ఇంకా ముందుకు వెళ్ళలేదు.

మక్కా ప్రజలు రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంను చిత్ర హింసలకు గురి చేయడం ప్రారంభించిన తరుణంలో మరియు వాటి వలన ధర్మ ప్రచారానికి అడ్డుగా నిలుస్తున్నందున అల్లాహ్ తాలా హుజూర్ (స)తో మక్కా వదిలి వెళ్ళమని ఆదేశించాడు. హుజూర్ (స) తో పాటు హజ్రత్ అబూబకర్ రజి కూడ మక్కాను వీడడానికి సిద్ధమైపోయారు.

హజ్రత్ అబూబకర్ సిద్ధీక్ రజియల్లాహ్ అన్‌హు గారి సత్యత ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ముట్టడించిన సమయంలో బహిర్గతమైనది. కొందరు అవిశ్వాసులు కేవలం మక్కా నుండి వెళ్ళగొట్టాలనే అభిప్రాయాన్ని వ్యక్త పర్చినప్పటికి అనేకులు మాత్రం చంపాలనే నిశ్చయించుకున్నారు. అలాంటి పరిస్థితులలో హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ అన్‌హు తమ సత్యతను మరియు ఉన్నతమైన విధేయతను ఆదర్శంగా చూపించారు. ఈ ఆదర్శం ప్రళయ కాలం వరకు నిలుస్తుంది.

హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం సోమవారం రోజున మక్కా నుండి బయలు దేరినారు. మదీనాకు కూడ సోమవారమే చేరుకున్నారు.

జుహఫా ప్రాంతానికి చేరుకున్న తరువాత, జుహఫా మక్కా నుండి 82 మైళ్ళ దూరంలో ఉన్నది. ఈ సూక్తి అవతరించినది. ఇన్నల్లజీన ఫరజ అలైకల్ ఖుర్‌ఆన్ లా రాద్దుక ఇలా మఅదిన్ (ఖసస్: 86) అనగా నిశ్చయముగా నీపై ఖుర్‌ఆన్ అవతరింపజేసిన అతడే నిన్ను తప్పకుండా ఒక తిరిగి వచ్చు ప్రాంతానికి తప్పకుండా తీసుకవచ్చును.

మక్కా మరియు దాని చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి నగరాలలో గ్రామాలలో 100 ఒంటెల బహుమతిని ప్రకటించారు. కావున అనేకులు ఆ బహుమానాన్ని తామే దక్కించుకోవాలని ప్రయత్నించసాగారు. ఈ క్రమంలోనే సురాఖ బిన్ మాలిక్ ఇలా తెలిపాడు. తరువాత కాలంలో ఇతడు ఇస్లాంను స్వీకరించాడు.

ఇన్షా అల్లాహ్ ఈ ప్రస్తావన ఇక ముందు కూడ కొనసాగుతుంది. రేపటి నుండి నూతన సంవత్సరం కూడ ప్రారంభమవుచున్నది. ఇన్షా అల్లాహ్.

## సయ్యిద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 31 డిసంబర్ 2021, (31 ఫతహ్ 1400 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

గత జుమా ప్రసంగంలో హజ్రత్ అబూబకర్ రజికు సూర్ గుహలో జరిగిన ఘటనను గూర్చిన ప్రస్తావన జరిగింది. ఆ ఘటనను గూర్చి సూర్ గుహ వద్దకు శత్రువులు చేరుకొను ఆంశంను గూర్చి ఖుర్‌ఆన్ మజీద్‌లో ఒక సూక్తి గలదు. అందులో అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. ఆ సూక్తి అనువాదం ఈ విధముగా గలదు. ఒకవేళ మీరు ఈ ప్రవక్తకు సహకరించకున్న కూడ అల్లాహ్ అంతకు ముందే అతనికి సహాయం చేశాడు. అతనిని అవిశ్వాసంను అవలంభించిన ఆ ప్రజలు జన్మస్థానం నుండి వెడల గొట్టినప్పుడు ఆ సమయంలో అతడు ఆ ఇరువురిలో ఒకడిగా ఉన్నాడు. ఆ సమయంలో ఆ గుహలో ఇరువురు ఉన్నారు. అతడు తన మిత్రునితో ఈ విధముగా అన్నాడు. బాధపడకుము. నిశ్చయముగా అల్లాహ్ మనతో ఉన్నాడు. అప్పుడు అల్లాహ్ తాలా తన వైపు నుండి వారిపై సంతృప్తిని అవతరింపజేశాడు. మీరు ఎన్నడు వీక్షించని సైన్యంతో అతడు వారికి సహకరించెను. అవిశ్వాసుల ప్రగల్భాలను అతడు నేలపాటు చేసి చూపాడు. అల్లాహ్ వాక్యములే అధిక్యతను కల్గియుండును. అల్లాహ్‌యే సంపూర్ణ శక్తివంతుడు, గొప్ప వివేకవంతుడు.

పవిత్ర ఖుర్‌ఆన్‌లో సూర్ గుహను గూర్చి ఈ ప్రస్తావన గలదు. అవిశ్వాసులైన మక్కా వాసులు గుహ ప్రక్కన నిలబడి మాట్లాడుకుంటున్నారు. హజ్రత్ అబూబకర్ రజి వాటిని విని ఒకవేళ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను ఇక్కడే పట్టుకున్నచో ఏమి చేస్తారో ఏమో? అని భయభ్రాంతులకు గురైనారు. ఇస్లాం మొత్తాం ఈ శుభప్రదమైన ఉనికితోనే ముడిపడి యున్నది. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల వారికి కల్గిన ఆ భయాందోళనలను హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం చూసి, హజ్రత్ అబూబకర్ రజి ఆందోళనకు గురవుచున్నారని గ్రహించి, ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. లా తహ్‌జన్ ఇన్నల్లాహ మఅనా నీవు ఆందోళన చెందకుము. నిశ్చయముగా మన దైవం మనతోనే ఉన్నాడు. (షరహ్ జర్కాని అలల్ మవాహిబ్ లిద్దని, సంపుటి 2, పుట 122–123, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1996)

ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరిస్తూ ప్రజలు సూర్ గుహ ఉన్నటు వంటి పర్వతం వద్దకు చేరుకన్నప్పుడు అన్వేషకుడు ఇలా అన్నాడు. ఈ అడుగుల తరువాత వారు ఇద్దరు ఎక్కడ అడుగులు వేశారు అనే విషయం నాకు అర్థం కావడంలేదు. వారు ఆ గుహకు అతి సమీపంనకు చేరుకున్నప్పుడు ఆ అన్వేషకుడు ఇలా అన్నాడు. దేవుని ప్రమాణం! మీరు ఎవరి కోసం అన్వేషిస్తూ ఇక్కడికి వచ్చారో వారు ఇక్కడి నుండి ఇంకా ముందుకు వెళ్ళలేదు. (తారీఖుల్ ఖుమ్స్, సంపుటి 2, పుట 15, ఫి వఖాఇఅ స్సనతుల్ ఊలా మిన్ హిజ్రతు దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2009)

గుహ ప్రక్కకు నిలబడి ఆ అన్వేషకుడు ఈ విధముగా మాట్లాడినప్పుడు వారిలో ఒకడు ఆ గుహలోకి త్రొంగి చూడడానికి ప్రయత్నించాడు. అప్పుడే ఉమయ్య బిన్ ఖలఫ్ వ్యంగముగా, నిర్లక్ష్యదోరణితో ఇలా అన్నాడు. ఈ జాలిని(మరియు చెట్టును )నేను ముహమ్మద్ పుట్టక ముందు నుండి ఇక్కడే చూస్తున్నాను. (సల్లల్లాహు అలైహి వసల్లం) మీ మేదడు పని చేయడం లేనట్లున్నది. అతడు ఇక్కడ ఎలా దాక్కొగలడు. ఇక్కడి నుండి పదండి పోదాం. వెరొకచోట వెదుకుదాం పదండి. ఇలా అంటూనే అక్కడి నుండి అందరు తిరిగి వచ్చారు. (అల్ మవాహిబు లిద్దునియా లి అల్లామా ఖస్తలాని, సంపుటి 1, పుట 292–293, ప్రచురణ అల్ మక్తబల్ ఇస్లామీ బెహ్‌రూత్ 2004)

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి సీరత్ ఖాతమున్నబియ్యీన్(స)లో ఖురైష్‌ల ప్రకటనలు, మరియు ప్రజలు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను అన్వేషించడంను గూర్చి ఈ విధముగా వ్రాసారు: “ మక్కా నాయకులు బహిరంగ ప్రకటన చేశారు. ఎవరైన ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)ను ప్రాణాలతో గాని, ప్రాణరహితముగా గాని పట్టుకొచ్చినచో అతనికి 100 ఒంటెలను బహుమతిగా ఇవ్వబడును. ఈ ప్రకటన వలన అనేక మంది బహుమాన కోరికతో మక్కాకు నలువైపుల పరుగులు తీశారు. మక్కా నాయకులు కూడ అన్వేషకుడిని పట్టుకొని అన్వేషిస్తూ హుజూర్ (స) వెనుకాలే బయలుదేరినారు. సూర్ గుహ ముందుకు చేరుకున్నారు. అక్కడికి చేరుకున్న తరువాత వారి అన్వేషకుడు వారితో

ఇలా అన్నాడు. ఇంతకంటే ముందుకు వెళ్ళినట్లు ఆనవాళ్ళు కనిపించడం లేదు. కావున ముహమ్మద్ (స) ఇక్కడే ఎక్కడో దాక్కొని ఉండాలి. (సల్లల్లాహు అలైహి వసల్లం) లేదా ఆకాశంపైకి వెళ్ళాలి. అంతలోనే ఒకరు ఎవరైన ఆ గుహలోకి త్రొంగి చూడండి అని అన్నాడు. కాని వెంటనే మరొక వ్యక్తి ఇలా అన్నాడు. వా ఇదేన తెలివిగల పని అంటే. ఎవరైన ఆ గుహలో దాచుకోగలరా?. ఇది చాలా భయంకరమైన, అంధాకరమైన ప్రాంతం. చాలా కాలం నుండి మేము ఈ ప్రాంతాన్ని ఈ విధముగానే చూస్తు వస్తున్నాము. మరొక కథనములో ఈ విధముగా గలదు. గుహ ముందు ఒక చెట్టు ఉన్నది. హుజూర్ (స) గుహలోకి ప్రవేశించిన తరువాత ఒక సాలేపురుగు ఆ చెట్టుకు జాలిని కట్టింది. గుహకు ముందు భాగంలోనే ఒక పావురపు జంట గూడును కట్టుకొని గ్రుడ్లు పెట్టింది. ” మిర్జా బషీర్ అహ్మద్ గారి దృష్టిలో “ఈ కథనము బలహీనమైనది. ఒకవేళ ఇలా జరిగినచో అందుకు కూడ ఆశ్చర్యపోవలసిన అవసరం లేదు. ” బలహీన కథనమే అయినా కూడ ఆశ్చర్యపోవలసిన అవసరంలేదు. ఎందుకనగా “ సాలే పురుగు కొన్ని క్షణాలలోనే చాలా పెద్ద ప్రాంతంలో జాలిని కట్టుకోగల్గుతుంది. పావురానికి కూడ గూడు కట్టుకొని గ్రుడ్లు పెట్టడానికి పెద్దగా సమయం కావలసిన అవసరం లేదు. అందుకే ఒకవేళ దేవుడు తన ప్రవక్తను కాపాడుకోవడానికి ఇలా చేయించినచో ఇందులో ఆశ్చర్యపోవలసిన అవసరమే లేదు. ఆ సమయంలో అలా జరగడం కూడ చాలా వరకు నిజమై ఉండవచ్చును. మొత్తానికి ఖురైష్‌లలో ఎవరు కూడ ముందుకు కదలలేదు. అక్కడి నుండే అందరు తిరిగి వచ్చారు. ”

తరువాత మరల ఇలా వ్రాసారు: “మరొక కథనములో ఈ విధముగా గలదు. ఖురైష్‌లు ఎంత సమీపంగా చేరుకున్నారనగా, వారి పాదాలు గుహలో ఉన్నవారికి కనిపించ సాగాయి. వారి మాటలు కూడ వినిపించసాగాయి.

ఆ సమయంలో హ్రజత్ అబూబకర్ రజి ఆందోళనకు గురై నెమ్మదిగా ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇలా అన్నారు. ఓ రసూలుల్లాహ్(స)! ఖురైష్‌లు ఇంతగా దగ్గరికి వచ్చారు, వారి పాదాలు కూడ కనిపిస్తున్నాయి. ఒకవేళ వారు ఇకొంచం ముందుకు వచ్చి త్రొంగి చూసినచో మనం కనిపిస్తాము. అందుకు హుజూర్ (స) ఇలా అన్నారు. లా తహ్‌జన్ ఇన్నల్లాహ మఅనా అనగా నీవు ఏ మాత్రం ఆందోళన చెందకు, అల్లాహ్ మనకు తోడుగా ఉన్నాడు. మరల ఇలా అన్నారు. వమా జన్నుక యా అబాబక్‌రు బి ఇస్‌నైని అల్లాహు సాలిసుహుమా అనగా ఓ అబూబకర్! నీవు ఆ ఇరువురు వ్యక్తులను గూర్చి ఏమి ఆలోచిస్తున్నావు. వారితో మూడవ వ్యక్తి వారి దేవుడు ఉన్నాడు. మరొక కథనములో ఈ విధముగా గలదు. ఖురైష్‌లు గుహ ముఖద్వారము వద్దకు చేరుకున్నప్పుడు హ్రజత్ అబూబకర్ రజి చాలా ఆందోళనకు గురైనారు. ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి ఆందోళనను చూసి కంగారు పడకుము అని వారికి ధైర్యాన్ని ఇచ్చారు. అందుకు హ్రజత్ అబూబకర్ రజి దు:ఖముతో నిండిన పదాలతో ఇలా అన్నారు. ఇన్ ఖుతిల్‌తు ఫ అనా రజులున్ వాహిదున్ వ ఇన్ ఖుతిల్‌త అన్‌త హలకతిల్ ఉమ్మతి. అనగా ఓ రసూలుల్లాహ్!. ఒకవేళ నేను చంపబడినచో నేను కేవలం ఒక వ్యక్తిని మాత్రమే. కాని (దేవుడు అలా చేయకుండుగాకా) ఒకవేళ మీకు ఏదైన జరిగినచో మొత్తం సమాజం కనుమరుగై పోతుంది. అందుకు హుజూర్ (స) దేవునితో దైవవాణి ని పొంది ఇలా అన్నారు. లా తహ్‌జన్ ఇన్నల్లాహా మఅనా (తౌబహ్:40) అనగా ఓ అబూబకర్ రజి! నీవు ఏ మాత్రం కంగారు పడకుము. ఎందుకనగా మన దేవుడు మనకు తోడుగా ఉన్నాడు. మనం ఇద్దరం అతని రక్షణలోనే ఉన్నాము. అనగా నీవు నా గురించి ఆందోళన చెందుచున్నావు. నీకు ఉన్నటు వంటి అభిమానం వలన నీ ప్రాణాలను లెక్కజేయడం లేదు. కాని ఇప్పుడున్న పరిస్థితులలో అల్లాహ్ తాలా నన్ను ఒక్కడినే కాపాడ కుండా నిన్ను కూడ కాపాడుతున్నాడు. అతడే మన ఇద్దరిని మన శత్రువుల నుండి కాపాడును. ”(సీరత్ ఖాతమున్నబియ్యాన్ (స) పుట 237-239)

ఇది సీరత్ ఖాతమున్నబియ్యాన్‌కు చెందిన ఆధారం. హ్రజత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఒకచోట దీనిని వివరిస్తూ ఇలా తెలిపారు: “ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అల్లాహ్ తాలా నుండి ప్రస్థానం చేయుటకు అనుమతి లభించినప్పుడు హుజూర్ (స) హ్రజత్ అబూబకర్ రజిను వెంటపెట్టుకొని సూర్ పర్వతం వైపు బయలుదేరినారు. ఆ పర్వతం మక్కా నుండి 6 నుండి 7 మైళ్ళదూరంలో ఉన్నది. ఆ పర్వతపు అంచున ఉన్నటు వంటి ఒక గుహలో వారు దాక్కున్నారు. ఉదయం వేళ అవిశ్వాసులు చూసినప్పుడు హుజూర్ (స) తమ ఇంట్లో కనిపించనందున, అన్ని రకాలుగా కాపలా కాస్తున్నా కూడ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతో విజయవంతంగా వెళ్ళిపోయారని తెలియగానే వారు వెంటనే హుజూర్ (స)ను పట్టుకోవడం కోసం పరుగులు తీశారు. ఆ క్రమంలోనే వారు పాదాల గుర్తులను గుర్తించి వెంబడించుటలో నైపుణ్యం ఉన్నటు వంటి కొంత మంది మక్కా అన్వేషకులను తమ వెంట తీసుకొని బయలు దేరగా వారు ఖురైష్‌లను సూర్ పర్వతం వద్దకు తీసుకవచ్చారు. ఆపై ఒకవేళ ముహమ్మద్ రసూలుల్లాహ్ (స)ఉన్నచోఇక్కడే ఎక్కడో ఉండాలి. ఇంతకు మించి వారి పాదాల గుర్తులు కనిపించడం లేదు అని అన్నాడు. ఆ సమయంలో శత్రువులు గుహ ముఖద్వారము వద్దనే నిలబడీ యున్నారు. లోనికి త్రొంగి చూడకుండా ఉండడానికి గుహ ద్వారము ఇరుకుగా లేకుండెను. చాలా పెద్దగానే ఉన్నది. అందులోకి త్రొంగి చూసినచో అందులో ఎవరైనా ఉన్నారా లేదా? అని చాలా సులువుగా తెలుసుకోవచ్చును. కాని అలాంటి పరిస్థితులలో కూడ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎలాంటి భయాందోళనకు గురి కాలేదు. హుజూర్ (స) ఆధ్యాత్మిక శక్తి వలన హ్రజత్ అబూబకర్ రజి హృదయం కూడ ధైర్యముగానే ఉన్నది. వారు మూసా (అ) అనుచరుల వలే మేము పట్టుబడ్డాము అని అనలేదు. ఒకవేళ వారు రజి ఏమైన పలికినచో ఈ పదాలను పలికినారు. ఓ రసూలుల్లాహ్ ! శత్రువులు మనకు చాలా సమీపంనకు చేరుకున్నారు. ఒకవేళ ఏ మాత్రం క్రిందికి త్రొంగి చూసిన కూడ మనం వారికి కనిపిస్తాము. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. ఉస్‌కుత్ యా అబాబక్‌ఱిన్ ఇస్‌నానిల్లాహు సాలిసుహుమా అబూబకర్! నిశబ్ధముగా ఉండుము. ఇప్పుడు మనం ఇద్దరం కాదు. మనతో పాటు మూడవ వ్యక్తిగా మనల అల్లాహ్ ఉన్నాడు. అలాంటప్పుడు వారు మనలను ఎలా చూడగలరు. కావున అలాగే జరిగింది. శత్రువులు ఆ గుహకు అంత సమీపంలోకి వచ్చినా కూడ ముందుకు వెళ్ళి త్రొంగి చూసే భాగ్యము వారికి దక్కలేదు. వారు అక్కడి నుండి ఏవో ఏవో మాట్లాడుకుంటూ తిరిగి వెళ్ళిపోయారు. మొత్తానికి ఈ ఘటనకు ఉన్న ఒక కోణం ఏమిటనగా, మూసా (అ) అనుచరులు భయపడి ఇలా అన్నారు. ఓ మూసా! మేము పట్టుబడ్డాము. అనగా వారు తమతో పాటు మూసా (అ)ను కూడ కలిపారు. ఇప్పుడు మనం అందరం ఫిర్‌ఔన్‌కు పట్టుబడుతాము అని వారు భావించారు. కాని ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అల్లాహ్ పై ఉన్న నమ్మకం హుజూర్ (స) అనుచరులపై కూడ ప్రభావాన్ని చూపింది. కావున వారి నోటి నుండి మనం పట్టుబడ్డాము అనే పదాలు కూడ వెలువడలేదు. ఒకవేళ వారు పలికినచో కేవలం శత్రువులు మనకు చాలా దగ్గరగా వచ్చారు. ఒకవేళ వారు మనలను చూడదలచినచో తేలికగా చూడగలరు అని పలికారు. కాని ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ ఆలోచనను కూడ భరించలేక పోయారు. అందుకే హుజూర్ (స) అలా ఆలోచించకుము. ఇప్పుడు మనం ఇద్దరం కాదు. మనతో పాటు మరొక ఉనికి గలదు. అతడే మన దేవుడు అని అన్నారు. ”

(తఫ్సీరే కబీర్ సంపుటి 7, పుట 146-147)

హ్రజత్ ముస్లేహ్ మౌవూద్ రజి మరొక సందర్భములో ఈ విధముగా తెలిపారు: మక్కా ప్రజలు రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంను చిత్ర హింసలకు గురి చేయడం ప్రారంభించిన తరుణంలో మరియు వాటి వలన ధర్మ ప్రచారానికి అడ్డుగా నిలుస్తున్నందున అల్లాహ్ తాలా హుజూర్ (స)తో మక్కా వదిలి వెళ్ళమని ఆదేశించాడు. హుజూర్ (స) తో పాటు హ్రజత్ అబూబకర్ రజి కూడ మక్కాను వీడడానికి సిద్ధమైపోయారు. అంతకు ముందు కూడ హ్రజత్ అబూబకర్ రజిను ప్రస్థానం చేయమని సూచించిన కూడ వారు రసూలూ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం విడిచి వెళ్ళుటకు సిద్ధముగా లేకుండెను. కాని రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాను విడిచి వెళ్ళుచున్న సమయంలో హ్రజత్ అబూబకర్ రజిను తోడుగా తీసుకవెళ్ళారు. వారు రాత్రివేళ ప్రయాణం ప్రారంభించారు.” హ్రజత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు. “ ఒక చోట నేను కూడ చూశాను” హజ్ యాత్ర సందర్భములో “ఆ పర్వతంలో ఒక చిన్న సురంగం ఉన్నది. దాని ముఖభాగం రెండు మూడు గజాల వెడల్పులో ఉన్నది. అందులోకి చేరి కూర్చున్నారు. హుజూర్ (స) వెళ్ళిన విషయం మక్కా వారికి తెలిసినప్పుడు వారు హుజూర్ (స) ను పట్టుకోవడానికి ప్రయత్నించారు. అరబ్‌లో చాలా అనుభవం గల అన్వేషకులు ఉండేవారు. వారి సహాయంతో అన్వేషణ ప్రారంభించిన వారు నేరుగా రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హ్రజత్ అబూబకర్ రజి కూర్చున్నచోటుకు చేరుకున్నారు. దేవుని మహత్యం వలన ఆ గుహ ముందు కొన్ని చెట్లు ఉండేవి. వాటి కొమ్మలు ఒకదానితో మరొకటి కలుసుకొని ఉన్నాయి. ఒకవేళ వారు ఆ కొమ్మలను జరిపిచూసినచో రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసలం మరియు హ్రజత్ అబూబకర్ రజి కూర్చున్న ఆ ప్రాంతం

వారికి కనిపించేది. అది ఎంత భయంకరమైన సందర్భమో ఆలోచించుకోండి. ఆ సమయంలో హజ్రత్ అబూబకర్ రజి ఆందోళనకు గురైనారు. తన కోసం కాదు రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం కోసం. ఆ సమయంలో రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. లా తహ్జన్ ఇన్నల్లాహా మాఅన ఎందుకు ఆందోళన చెందుతున్నావు. అల్లాహ్ తాలా మనకు తోడుగా ఉన్నాడు కదా!. ఒకవేళ రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ తాలాను తమ ఉనికిలో చూడనిచో ఇలాంటి ఆందోళన కరమైన సమయంలో భయపడకుండా ఉండడం సాధ్యమయ్యేది కాదు. ఎంతో శక్తిమంతుడు, ధైర్యవంతుడుకూడ శత్రువును తన ఎదురుగా చూసినప్పుడు ఆందోళన చెందుతాడు. కాని రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంకు అతి సమీపంలో చేరుకున్నప్పటికి ఇంకా చెప్పదలచినచో తలపై నిలిచినప్పటికి ఆందోళన చెందలేదు. శత్రువులు కూడ ఎలాంటి వారనగా గత 13 సంవత్సరాలుగా వారి ప్రాణాలను తీయాలని చూస్తున్నారు. అలాంటి వారితో ఆ అన్వేషకుడు ఇక్కడి నుండి ఆకాశం పైకి వెళ్ళి ఉండాలి లేదా ఇక్కడే ఎక్కడో దాగి ఉండాలి అని చెప్పినప్పుడు ఆ సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. లా తహ్జన్ ఇన్నల్లాహా మఅనా అల్లాహ్ మనకు తోడుగా ఉన్నాడు. కావున నీవు భయపడకుము అని ధైర్యాన్ని ఇచ్చారు. ఇది అల్లాహ్ తాలా యొక్క విజ్ఞానపు ఘనతయే. అందుకే హుజూర్ (స) అలా నచ్చజెప్పారు. హుజూర్ (స) అల్లాహ్‌ను తన ఉనికిలో చూసుకునేవారు. పైగా తమ వినాశనంతో దైవ విజ్ఞానపు వినాశనం తథ్యమని అందుకే ఎవరు తమను నాశనం చేయలేరని భావించుకున్నారు. ” (ఇర్ఫానే ఇలాయి అవుర్ ముహబ్బత్ బిల్లాహి కా ఆలి మర్తబ, అన్వారుల్ ఉలూమ్ సంపుటి 11, పుట 223-224).

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలిపారు: “ మన దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కూడ మదీనాకు ప్రస్థానం చేయుతరుణంలో హజ్రత్ అబూబకర్ రజిను సన్నిహితుడిగా ఎన్నుకున్న విధముగా హజ్రత్ ఈసా అలైహిస్సలాం తమ సేహ్నితునిగా కేవలం ఒకే ఒక అనుచరుడిని ఎన్నుకున్నారు. అనగా దోమాను. అందుకు కారణం రోమన్ ప్రభుత్వం హజ్రత్ ఈసాను ద్రోహిగా నిర్ధారించినది. ఈ నేరం క్రిందనే ఫిలాతూస్ కూడ ఖైసర్ ఆదేశాల మేరకు హత్యచేయబడ్డాడు. ఎందుకనగా వారు అనుక్షణం హజ్రత్ ఈసాను అనుసరించేవారు. పైగ అతని భార్య కూడ హజ్రత్ ఈసా శిష్యురాలు. కావున హజ్రత్ ఈసా అలైహిస్సలాం తప్పని పరిస్థితులలో ఆ దేశం నుండి రహస్యముగా బయలుదేర వలసి వచ్చింది. ఏ బృంధాన్ని కూడ తోడుగా తీసుకవెళ్ళలేదు. ఈ కారణం చేతనే వారు తమ ప్రయాణంలో కేవలం దోమానే తోడుగా తీసుకవెళ్ళారు. మన దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కూడ మదీనా కొరకు బయలుదేరినప్పుడు కేవలం హజ్రత్ అబూబకర్ రజిను తోడుగా తీసుకవెళ్ళారు. మన దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మిగిలిన అనుచరులు కూడ వివిధ మార్గాల ద్వారా ప్రయాణం చేస్తూ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకున్నారు. ఆ విధముగానే హజ్రత్ ఈసా అలైహిస్సలాం అనుచరులు కూడ వివిధ మార్గాల ద్వారా ప్రయాణించి హజ్రత్ ఈసా అలైహిస్సలాంను చేరుకున్నారు. ” (జమీమా బరాహీనే అహ్మదియ్య, భాగం 5, రూహాని ఖజాయిన్ సంపుటి 21, పుట 402)

మరొక చోట హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలిపారు: హజ్రత్ అబూబకర్ సిద్ధిక్ రజియల్లాహ్ అన్‌హు గారి సత్యత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ముట్టడించిన సమయంలో బహిర్గతమైనది. కొందరు అవిశ్వాసులు కేవలం మక్కా నుండి వెళ్ళగొట్టాలనే అభిప్రాయాన్ని వ్యక్త పర్చినప్పటికి అనేకులు మాత్రం చంపాలనే నిశ్చయించుకున్నారు. అలాంటి పరిస్థితులలో హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ అన్‌హు తమ సత్యతను మరియు ఉన్నతమైన విధేయతను ఆదర్శంగా చూపించారు. ఈ ఆదర్శం ప్రళయ కాలం వరకు నిలుస్తుంది.

ఆ క్లిష్ట సమయంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూబకర్ రజిను ఎన్నుకోవడమే వారి సత్యత మరియు ఉన్నతమైన విధేయతను ఒక బలవంతమైన నిదర్శనం. ...... ఈ విధముగానే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎన్నుకున్నారు. ఆ సమయంలో హుజూర్ (స) సన్నిధిలో 70 నుండి 80 మంది వరకు అనుచరులు ఉన్నారు. వారిలో హజ్రత్ అలీ రజియల్లాహ్ అన్‌హు కూడ ఉన్నారు. కాని వారందరు ఉన్నప్పటికి కూడ హుజూర్ (స) తమ సాన్నిహిత్యం కోసం హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ అన్‌హును ఎన్నుకున్నారు. ఇందులో దాగిఉన్న రహస్యం ఏమిటి?. వాస్తవమేమనగా, దైవ ప్రవక్తలు దేవుని దృష్టితో చూస్తారు. వారికి అవగాహన దైవం నుండే లభిస్తుంది. అందుకే అల్లాహ్ తాలాయే ఆం హజ్రత్ సల్లల్లాహ్ అలైహి వసల్లంకు దైవ స్వప్నాల ద్వారా మరియు దైవవాణుల ద్వారా ఈ కార్యనిర్వాహణ కోసం హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలాయే సరైనవారని తెలిపాడు. అబూబకర్ రజి కూడ ఆ క్లిష్ట సమయంలో హుజూర్ (స)కు తోడుగా నిలిచారు. అది చాలా భయంకరమైన పరీక్ష సమయం. హజ్రత్ మసీహ్ (అ)కు కూడ ఇలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు వారి శిష్యులు వారిని వదిలి పారిపోయారు. వారిలో ఒకరు శపించారు. కాని అనుచరుల రజిలో ప్రతి ఒక్కరు పూర్తి స్థాయిలో విధేయతను ప్రదర్శించారు. మొత్తానికి హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ అన్‌హు హుజూర్ (స)కు తోడుగా నిలిచారు. సూర్ అనే ఒక గుహలో హుజూర్ (స) దాక్కున్నారు. హుజూర్ (స)ను చిత్ర హింసలకు గురి చేయాలని భావించుకున్న దుష్టులు ఒక ప్రణాళిక ప్రకారం వారిని పట్టుకోవడం కోసం అన్వేషిస్తూ గుహ ముందుకు చేరుకున్నారు. హజ్రత్ అబూబకర్ రజి సిద్ధీఖ్ రజియల్లాహ్ అన్‌హు ఇలా విన్నవించుకున్నారు. ఇప్పుడు వారు మన ముందుకు వచ్చి నిలబడ్డారు. వారిలో ఎవరైన ఒకరు త్రొంగి చూసినచో వారికి మనం కనిపిస్తాము. వారు మనలను పట్టుకుంటారు. అందుకు హుజూర్ (స) వారితో లా తహ్జన్ ఇన్నల్లాహా మఅనా నీవు ఆందోళన చెందకు. అల్లాహ్ తాలా మనకు తోడుగా ఉన్నాడు అని అన్నారు. ఈ పదాలను పరిశీలించి చూడుము. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూబకర్ రజిను తమలో కలుపుకున్నారు. అందుకే ఇన్నలాహా మఅనా అని అన్నారు. మఅనాలో వారు ఇరువురు ఉన్నారు. అనగా అల్లాహ్ తాలా నీతో పాటు, నాతో పాటు ఉన్నాడు. అల్లాహ్ తాలా త్రాసు యొక్క ఒక పళ్ళెములో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను మరొక పళ్ళెములో హజ్రత్ సిద్ధీఖ్ రజిను ఉంచాడు. ఆ సమయంలో ఇరువురు ఆపదలోనే ఉన్నారు. ఎందుకనగా ఆ స్థితియే ఇస్లాం పటిష్టతకు నాంది పడడం లేదా పూర్తిగా అంతరించిపోవడంనకు కారణమగును. శత్రువులు గుహ ముందు ఉన్నారు. వివిధ రకాల అభిప్రాయాలు వెలువడుతున్నాయి. కొందరు ఆ గుహలోకి త్రొంగి చూడాలని అంటున్నారు. ఎందుకనగా పాదాల గుర్తులు ఇక్కడికే వచ్చి ముగిసిపోయాయి. కాని వారిలో కొందరు మాత్రం ఇక్కడికి మానవుడు ఎలా వస్తాడు?. సాలే పురుగు జాలి అల్లినది. పావురాలు గ్రుడ్లు పెట్టాయి. ఇలాంటి మాటలు వారికి లోపలి వరకు వినిపిస్తున్నాయి. పైగా వారు ఎంతో స్పష్టముగా ఆ మాటలను వింటున్నారు. పైగా శత్రువులు వారిని అంతమొందించాలనే సంకల్పంతో వచ్చారు. పిచ్చివారి వలే ముందుకు వస్తూనే ఉన్నారు. అయినా కూడ వారి ధైర్యాన్ని చూడండి. శత్రువులు తల వద్ద ఉన్నారు. ఆ స్థితిలో వారు (స) తమ సత్యవంతుడైన మిత్రుడు సిద్ధీఖ్ రజితో ఇలా అన్నారు. లా తహ్జన్ ఇన్నల్లాహా మఅనా. ఈ పదాలు ఎంతో స్పష్టముగా తెలియజేయు విషయమేమనగా హుజూర్ (స) తమ నోటి ద్వారా పలికారు. ఎందుకనగా ఈ పదాలు ఉచ్చరణను కోరుకుంటున్నాయి. అంతేగాని సైగలతో పని కాదు. బయట శత్రువులు సలహాలు సంప్రదింపులు జరుపుకుంటున్నారు. లోన నాయకుడు, సేవకుడు ఇరువురు మాట్లాడుకుంటున్నారు. శత్రువులు మాటలను వింటున్నారా? లేదా? అని కూడ పట్టించుకోవడం లేదు. ఇదే అల్లాహ్ తాలా పట్ల వారికి ఉన్నటు వంటి సంపూర్ణ విశ్వాసం మరియు పరిజ్ఞానానికి నిదర్శనం. దేవుని వాగ్దానాలపై పూర్తి నమ్మకం ఉన్నది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ధైర్య సహసాలకు ఈ ఉదాహరణ చాలును. (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 376-378).

మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరొక సందర్భములో ఈ విధముగా తెలిపారు: “ వైభవోపేతుడైన అల్లాహ్ తన అమాయ ప్రవక్తను కాపాడడం కోసం ఒక మహత్యాన్ని ప్రదర్శించాడు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి మిత్రులు తల దాచుకున్న ఆ గుహ ముందుకు శత్రువులు చేరుకున్నా కూడ వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను చూడలేక పోయారు. ఎందుకనగా దేవుడు ఒక పావురాన్ని పంపించగా, అది ఆ రాత్రియే ఆ గుహ ముందు ఒక గూడును కట్టుకున్నది. అందులో గ్రుడ్లు పెట్టినది. అదే విధముగా దేవుని ఆదేశం మేరకు ఒకసాలే పురుగు ఆ గుహకు జాలిని అల్లినది. ఫలితముగా శత్రువులు మోసపోయి నిష్ప్రయోజనంగా తిరిగి వచ్చారు.” (సుర్మా ఛష్మాయే ఆర్యా, రూహాని ఖజాయిన్ సంపుటి 2, పుట 66 అనుబంధము)

మరొక కథనములో ఈ విధముగా గలదు: ముందుగా నిర్ణయించుకున్న ప్రణాళిక ప్రకారం హజ్రత్ అబూబకర్ రజి తెలివైన కుమారుడు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబూబకర్ రజి రాత్రి వేళ సూర్ గుహ వద్దకు చేరుకొని ఆ రోజు జరిగిన విషయాలన్నింటిని గూర్చి వివరించేవారు. ఆపై మార్గదర్శకాలను పొందేవారు. ప్రొద్దు ప్రొద్దునే రాత్రి వేళ మక్కాలో నిద్రపోయిన వారి వలే తిరిగి వెళ్ళేవారు. అదే విధముగా ఆమిర్ బిన్ ఫహెరా విజ్ఞతను చూడండి. రాత్రివేళ పాలు ఇచ్చే మేకల

పాలను పితికిన తరువాత హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబూబకర్ రజి పాదల గుర్తులు చెరిగిపోయే విధముగా మేకలను, గొర్రెలను తీసుకవెళ్ళేవారు. (సహి బుఖారి, కితాబుల్ మనాకిబుల్ అన్సార్, బాబ్ హిజ్రతున్నబియ్యి సల్లల్లాహు అలైహి వసల్లం....... హదీస్ 3905)( సీరతున్నబవియ్యత్ లి ఇబ్నే హష్షామ్, భాగం 1-2, పుట 289, జికర్ హిజ్రతుర్రసూలు, ప్రచురణ దారుల్ కుతుబుల్ అరబి బెహ్‌రూత్ 2008).

కొందరు చరిత్ర కారులు ఈ విషయాన్ని ఈ విధముగా వ్రాసారు: హజ్రత్ అస్మా రజి ప్రతి రోజు భోజనం తీసుకవెళ్ళేవారు. (సీరతుల్ హల్బియ, భాగం 2, పుట 54, బాబ్ అర్జ్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ..... దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002) కాని ఇది ఊహకందని విషయం. కొందరి దృష్టిలో ఏర్పడిన అభిప్రాయమేమనగా, ఇంతటి క్లిష్ట సమయంలో ఒక యువతి ప్రతి రోజు అటు వైపు రావడం పోవడం వారి గోప్యతను బహిర్గతం చేయడమే అవుతుంది. ఇది సరైనదే. మరోవైపు అబ్దుల్లాహ్ బిన్ అబూబకర్ రజి ప్రతి రోజు వచ్చేవారు. అలాంటప్పుడు మరి అస్మా మరల భోజనంను తీసుకరావలసిన అవసరం ఎందుకు వచ్చింది. వాస్తవం అల్లాహ్‌యే ఎరుగును. కాని మూడు రోజులు ఈ విధముగానే గడిపోయాయి. మక్కా వారు సమీప ప్రాంతాలన్ని వెదికినా కనిపించక పోయేసరికివారు పరస్పరం చర్చించుకొని వారు చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి గ్రామాలలో, నగరాలలో చాలా పెద్ద బహుమతిని ప్రకటించారు. అతడు ఈ విధముగా ప్రకటించాడు. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను ప్రాణాలతో లేదా శవంగానైన పట్టుక వచ్చినచో వారి100 ఒంటెలను బహుమతిగా ఇవ్వబడును. ఇంత పెద్ద బహుమతికి ఎవరిలో దురాశ కలుగదు. కావున చాలా మంది ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను పట్టుకోవడానికి బయుల దేరినారు.

(సీరతుల్ హలబియా సంపుటి 2, పుట 58, బాబ్ హిజ్రతు ఇలల్ మదీనతి ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002).

మరోవైపు మూడు రోజులు పూర్తి చేసుకున్న తరువాత నిర్ణయిత ప్రణాళిక మేరకు అబ్దుల్లాహ్ బిన్ ఉరైఖిత్ ఒంటెలను తీసుకవచ్చాడు. సహి బుఖారి ఒక కథనము మేరకు ఇలా పేర్కొనబడింది. అబ్దుల్లాహ్ బిన్ ఉరైఖిత్‌తో వాగ్దానం తీసుకున్నారు. మూడు రోజుల తరువాత ఉదయం వేళ ఒంటెలను తీసుకొని వచ్చును.

(సీరతున్నబవియ్యత్‌లి ఇబ్నే హష్షామ్ పుట 344, హిజ్రతు ర్రసూలు ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001)(సహి బుఖారి, కితాబుల్ మనాకిబుల్ అన్సార్, బాబ్ హిజ్రతున్నబి సల్లల్లాహు అలైహి వసల్లం.. హదీస్ 3905)( ఫతహుల్ బారి షరహ్ సహి బుఖారి, సంపుటి 7, పుట 238, దారుల్ మఅరుఫతు బెహ్‌రూత్)

ఈ కథనము ద్వారా తెలియునదేమనగా సూర్ గుహ నుండి మదీనా వైపు ఉదయం వేళ బయలు దేరినారు. కాని బుఖారికి చెందిన ఇతర కథనాల ద్వారా తెలుయునదేమనగా, ప్రయాణంను రాత్రివేళ ప్రారంభించారు. ఈ క్రమంలోనే హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు అబ్దుల్లాహ్ బిన్ ఉరైఖిత్‌ను గూర్చి ప్రస్తావించుతూ ఇలా వ్రాసారు: " ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ అబూబకర్ రజిలు అంతకు ముందే తమ ఒంటెలను వారికి అప్పగించారు. ఆపై మూడు రాత్రుల తరువాత ఉదయం వేళ ఒంటెలను తీసుకొని సూర్ గుహ వద్దకు చేరుకోవాలి. కావున అతడు నిర్ణయిత ప్రణాళిక ప్రకారం చేరుకున్నాడు. ఇది బుఖారికి చెందిన ప్రముఖ కథనము. కాని చరిత్రకారులు ఈ విధముగా వ్రాసారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం రాత్రివేళ బయలు దేరినారు. బుఖారికి చెందిన మరొక కథనము కూడ ఈ హదీస్‌ను బలపర్చుతుంది. అంచనా ప్రకారం కూడ హుజూర్ (స) రాత్రివేళనే ప్రయాణాన్ని ప్రారంభించారు."

(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) పుట 239-240)

రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం సోమవారం రాత్రి రబీఉల్ అవ్వల్ ఒకటవ తేదిన సూర్ గుహ నుండి బయలు దేరినారు. ఇబ్నే సఅద్ మేరకు హుజూర్ (స) రబీఉల్ అవ్వల్ 4వ తేదిన సోమవారం గుహ నుండి బయలుదేరినారు. (తారీఖుల్ ఖమీస్ సంపుటి 2, పుట 18,జికర్ ఖరూజ సల్లల్లాహు అలైహి వసల్లం మఅ అబూబకర్ మిన్ మక్కత......... దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2009)

మొదటి తేది అని ఖమీస్ పేర్కొన్నాడు. సహి బుఖారి విశ్లేషణలో అల్లామా ఇబ్నే హజర్ అస్కిలాని ఇలా వ్రాసారు: ఇమాం హకీం గారు ఇలా వ్రాసారు. ఇలాంటి కథనాలు చాలా ఉన్నాయి. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం సోమవారం రోజున మక్కా నుండి బయలు దేరినారు. మదీనాకు కూడ సోమవారమే చేరుకున్నారు. ముహమ్మద్ బిన్ మూసాఖ్వారజమి గారు ఇలా వ్రాసారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గురువారం రోజున మక్కా నుండి బయలు దేరినారు. అల్లామా ఇబ్నే హజర్ ఆ కథనాలను గూర్చి ఈ విధముగా పేర్కొన్నారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కా నుండి గురువారం రోజున బయలు దేరగా, శుక్రవారం, శనివారం, ఆదివారం మూడు రాత్రులు గడిపిన తరువాత సోమవారం మదీనా వైపు ప్రయాణం సాగించారు. (ఫతహుల్ బారి షరఅ సహి బుఖారి లి ఇబ్నే హజర్ సంపుటి 7, పుట 299, ప్రచురణ ఖదీమి కుతుబ్ ఆరాం బాఘ్ కరాచి).

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖస్వా అనే పేరు గల ఒంటేపై ప్రయాణం చేశారు. హజ్రత్ అబూబకర్ రజి తన ఒంటెపై తనతో పాటు ఆమిర్ బిన్ ఫుహైరహ్‌ను కూడ కూర్చొబెట్టుకొని ప్రయాణించారు. హజ్రత్ అబూబకర్ రజి ఇంట్లో 5 నుండి 6 వేల దిర్హములు ఉండగా వాటిని కూడ వెంట తీసుకొని బయలుదేరినారు. మరి కొన్ని కథనాల మేరకు ఆమిర్ బిన్ ఫుహైరహ్ మరియు హజ్రత్ అస్మా రజి భోజనం తీసుకవెళ్ళారు. ఆ భోజనంలో కాల్చిన మేక మాంసం ఉన్నది. కాని అక్కడికి చేరుకున్న తరువాత అన్నం మరియు నీళ్ళ సంచిని కట్టడానికి వారికి ఎలాంటి త్రాడు దొరకలేదు. అందువలన హజ్రత్ అస్మా రజి తమ నాడాను తీసి రెండు ముక్కలుగా చేసి ఒకదానితో భోజనపు సంచిని, మరొకదానితో నీళ్ళ సంచి మూతిని కట్టివేశారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అస్మా రజికు స్వర్గంలో రెండు నాడాలు లభించునని శుభవార్తను అందించారు. ఆ తరువాత వారిని సాగనంపారు. ఆపై వారు అల్లాహుమ్మ స్హబ్‌ని ఫి సఫరి వఖ్‌లుఫ్‌ని ఫి అహ్‌లి అనగా ఓ అల్లాహ్! నా ప్రయాణంలో నీవు నాకు తోడుగా ఉండుము. నా కుటుంబ సభ్యులలో నాకు ప్రతినిధిగా ఉండుము. అని దుఆ చేశారు. (ముహమ్మద్ రసూలుల్లాహ్ వల్లజీన మఅఉ అజ్ అబ్దుల్ హమీద్ జూదతుల్ సహార సంపుటి 3, పుట 61, మక్తబతుల్ మిసర్)(సీరతున్నబవియ్యతు లి ఇబ్నే హష్షామ్ పుట 345, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001).

ముందుగా ప్రస్తావించబడిన కథనములో హజ్రత్ అబూబకర్ రజి ఇంట్లో నుండి ప్రయాణమవుచున్న సమయంలో నాడాకు చెందిన ఘటన జరిగినట్లు గలదు. కాని ఈ కథనములో ఇక్కడ కూడ జరిగినట్లు గలదు. చరిత్రలో కూడ రెండు సందర్భాలలో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు గలదు. కొందరి దృష్టిలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రస్థానం చేయడం కోసం మక్కాలో హజ్రత్ అబూబకర్ రజి ఇంట్లో నుండిసూర్ గుహకు బయలుదేరుచున్నప్పుడు చోటు చేసుకున్నది. మరి కొందరి దృష్టిలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సూర్ గుహ నుండి మదీనాకు బయలు దేరుచున్న సందర్భములో చోటు చేసుకున్నట్లు గలదు. మొత్తానికి రెండు చోట్ల ప్రస్తావన గలదు. కాని బుఖారిలో మాత్రం హజ్రత్ ఆయిషా రజియల్లాహు అన్‌హా ప్రస్థాన ఘటనను గూర్చి వివరముగా తెలిపారు. ఆ కథనము ద్వారా కూడ తెలియునదేమనగా, ఇది హజ్రత్ అబూబకర్ రజి ఇంట్లో నుండి బయలు దేరుచున్నప్పటి ఘటన. కావున బుఖారి కథనానికే ఎక్కువ ప్రాధాన్యతనివ్వడం సమంజసం. ఎందుకనగా మొదటి విషయమేమనగా, సూర్ గుహలో రహస్యముగా ఉన్న స్థితిని చూసినచో అక్కడికి హజ్రత్ అస్మా రజి భోజనాన్ని తీసుకోని వెళ్ళడం సరైనది కాదు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబూబకర్ రజి మరియు ఆమిర్ బిన్ ఫుహైరహ్ రజి ఇరువురు వ్యక్తులు రరోజు రహస్యముగా గుపకు వెళ్ళుచున్నారు. అలాంటప్పుడు మరల ఒక స్త్రీకి వెళ్ళవలసిన అవసరం ఎందుకు వచ్చింది?. అలా ఒక మహిళ వెళ్ళడం గోప్యతకు, రక్షణకు అనుగుణముగా లేదు. ఏది ఏమైనప్పటికి ఇంట్లో కూడ నాడాతో భోజనంను కట్టి వేసినట్లు గలదు. ఈ ఘటనలో హజ్రత్ అస్మా రజి గారి త్యాగస్ఫూర్తి, అభిమానపు దృశ్యాలు కనిపిస్తుంటాయి. ఆ సమయంలో భోజన సంచిని కట్టడానికి ఎలాంటి త్రాడు లభించనందున త్రాడు కోసం వెదికి సమయాన్ని వృధా చేయకూడదని భావించి (తన నాడాను తీసి కట్టి ఉండవచ్చును). గుహలో కూడ జరిగినట్లు చెప్పుకోవచ్చును. ఎందుకనగా అక్కడ కూడ ఎలాంటి త్రాడు దొరకకపోవచ్చును. కాని ఇంట్లో కూడ ఈ ఘటనే చోటు చేసుకోవచ్చును. మూతులు కట్టడానికి ఏమియు దొరకనందున సమయాన్ని వృధా చేయకూడదనే భయంతోనే తన నడుముకు ఉన్న నాడాను తీసి భోజన సంచికి మూతి కట్టి హజ్రత్ అబూబకర్ రజిను, మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను సాగనంపారు. అందుకే బుఖారి కథనము మేరకు భోజన సంచి మూతిని కట్టడానికి నాడా తీసిన ఘటన హజ్రత్ అబూబకర్ రజి ఇంట్లో జరిగి ఉండవచ్చును, అంతేగాని సూర్ గుహ నుండి మదీనాకు వెళ్ళుచున్నప్పుడు మాత్రం కాదు. మొత్తానికి అల్లాహ్‌యే బాగుగా ఎరుగును.

హజ్రత్ అస్మా రజి ఇలా ఉల్లేఖించారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి

వసల్లం మరియు హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హు వలస కోసం బయలు దేరినప్పుడు హజ్రత్ అబూబకర్ రజి తన వద్ద ఉన్నటు వంటి మొత్తం నగదును వెంట తీసుకవెళ్ళారు.

మరల వారు రజి ఇలా ఉల్లేఖించారు: మా తాతా గారు అబు ఖుహాఫా మా వద్దకు వచ్చారు. అప్పటికి వారు కూడ చూపును కోల్పోయారు. వారు ఇలా అన్నారు. దేవుని ప్రమాణం! అతడు అనగా హజ్రత్ అబూబకర్ రజి తన వ్యక్తిత్వంతో పాటు తన నగదును కూడ తన వెంట తీసుకవెళ్ళి మిమ్ములను ఆర్థిక పరంగా కూడ కష్టాలపాలు చేశాడు కదా! అని అన్నాడు. అందుకు హజ్రత్ అస్మా రజి ఇలా అన్నారు. నేను కొన్ని రాళ్ళను తీసుకోని నా తండ్రి ఎక్కడైతే నగదును దాచేవారో అక్కడి వెలుగు చోట పెట్టాను. ఆ తరువాత వాటిపై ఒక వస్త్రాన్ని కప్పాను. ఆపై నేను మా తాత చేతిని పట్టుకొని తీసుకవెళ్ళి తాతా ఆ నగదును పట్టుకొని చూడుము అని అన్నాను. అలా వారు ఆ రాళ్ళను పట్టుకొని ఒకవేళ వారు ఇంత నగదును మీ కోసం వదిలి వెళ్ళినచో ఎలాంటి అభ్యంతరం లేదు, అతడు మీకు మేలు చేశాడు అని అన్నారు. హజ్రత్ అస్మా రజి ఇలా అన్నారు. అల్లాహ్ ప్రమాణం! హజ్రత్ అబూబకర్ రజి మా కోసం ఏమియును వదిలి వెళ్ళలేదు. కాని మా తాతాగారిని సంతృప్తి పర్చాలనుకున్నాను. అందుకే నేను అలా చేశాను. (సీరతున్నబవియ్యతు లి ఇబ్నే హష్షామ్ 345, హిజ్రతు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001)

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు సూర్ గూహ నుండి బయలు దేరు అంశంను గూర్చి ఇలా వ్రాసారు: సూర్ గుహ నుండి బయటికి వచ్చి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్ ఖస్వా అనే ఒంటెపై ప్రయాణం చేశారు. రెండవ ఒంటెపై హజ్రత్ అబూబకర్ రజి మరియు వారి సేవకుడు ఆమిర్ బిన్ ఫుహైరహ్ కూర్చొని ప్రయాణం చేశారు. ప్రయాణంను ప్రారంభించి హుజూర్ (స) మక్కా వైపు తిరిగి చూస్తూ ఆవేధనతో నిండిన స్వరంతో ఈ విధముగా అన్నారు. ఓ మక్కా నగరమా! నీవు అన్ని ప్రాంతాల కంటే చాలా ఇష్టమైన ప్రాంతానివి. కాని నీ ప్రజలు నన్ను ఇక్కడ ఉండనీయడం లేదు. అప్పుడు హజ్రత్ అబూబకర్ రజి ఇలా అన్నారు. వారు తమ ప్రవక్తను వెళ్ళగొట్టుచున్నారు. కావున ఇక వారు తప్పకుండా నాశనమవుతారు. " (సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) పుట 240).

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు: " రెండు రోజులు ఆ గుహలోనే ఎదురు చూసిన తరువాత ముందు అనుకున్న ప్రకారంగానే రాత్రి వేళ గుహ వరకు ఒంటెలను తీసుకరావడం జరిగింది. ఆ రెండు వేగంగా పరుగెత్తే ఒంటెలపై ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి అనుచరులు ప్రయాణించారు. ఒక ఒంటెపై ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు దారి చూపేవ్యక్తి ఇరువురు కూర్చున్నారు. " మరొక కథనములో ఇద్దరు ఒకే ఒంటెపై కూర్చున్నారని, మరొక కథనములో మూడు ఒంటెలని గలదు. మొత్తానికి " రెండవ ఒంటెపై హజ్రత్ అబూబకర్ రజి మరియు వారి సేవకుడు ఆమిర్ బిన్ ఫుహైరహ్ కూర్చున్నారు. మదీనా వైపు ప్రయాణించడానికి ముందు రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తాను జన్మించిన పవిత్రమైన నగరం, వారు అవతరించినటు వంటి నగరం, హజ్రత్ ఇస్మాయీల్ అలైహిస్సలాం కాలం నుండి వారి తాత ముత్తాల వరకు ఉన్నటు వంటి నగరం మక్కావైపు ముఖమును త్రిప్పుచూ చివరి చూపు చూశారు. ఎంతో బాధతో ఆ నగరాన్ని ఉద్దేశిస్తూ ఇలా అన్నారు.: ఓ మక్కా నగరమా! నీవు నాకు అన్ని ప్రాంతాల కంటే చాలా ఇష్టమైన నగరానివి. కాని నీ ప్రజలు నన్ను ఇక్కడ ఉండనీయడం లేదు. అప్పుడు హజ్రత్ అబూబకర్ రజి కూడ ఎంతో విచారకముగా ఇలా అన్నారు. ఈ ప్రజలు తమ ప్రవక్తను వెడలగొట్టారు. ఒక వీరు తప్పకుండా వినాశనమైపోతారు. "(దిబాచ తఫ్సీరుల్ ఖుర్‌ఆన్, అన్వారుల్ ఉలూమ్ సంపుటి 20, పుట 223-224) (సీరతున్న బవియ్యత్ లి ఇబ్నే హష్షామ్, బాబ్ హిజ్రత్రసూలు సల్లల్లాహు అలైహి వసల్లం పుట 344, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001).

మరొక కథనములో ఈ విధముగా గలదు: జుహఫా ప్రాంతానికి చేరుకున్న తరువాత, జుహఫా మక్కా నుండి 82 మైళ్ళ దూరంలో ఉన్నది. ఈ సూక్తి అవతరించినది. ఇన్నల్లజీన ఫరజ అలైకల్ ఖుర్‌ఆన్ లా రాద్దుక ఇలా మఅదిన్ (ఖసస్: 86) అనగా నిశ్చయముగా నీపై ఖుర్‌ఆన్ అవతరింపజేసిన అతడే నిన్ను తప్పకుండా ఒక తిరిగి వచ్చు ప్రాంతానికి తప్పకుండా తీసుకవచ్చును. (ముహమ్మద్ రసూలుల్లాహ్ వల్లజీన మఅ అబ్దుల్ హమీద్, జూదతు స్సహార్ సంపుటి 3, పుట 64, మక్తబతు మిసర్)( షరహ్ జర్కాని అల మవాహిబ్ లిద్దునియా సంపుటి 2, పుట 172, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ ).

రాత్రి యంతయు ప్రయాణం చేశారు. ఆపై మధ్యాహ్న సమయం వరకు కూడ ప్రయాణించి ఒక పర్వతపు నీడలో ఆ బృంధ సభ్యులు విశ్రాంతి తీసుకోసాగారు. హజ్రత్ అబూబకర్ రజిఒక దుప్పటిని నేలపై పర్చి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్రాంతి తీసుకొమ్మని వేడుకున్నారు. కావున దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం విశ్రాంతి తీసుకోసాగారు. ఆ తరువాత హజ్రత్ అబూబకర్ రజి బయటికి వచ్చి ఎవరైన వెంబడిస్తున్నారా? అని దూరదూరాల వరకు చూశారు. ఎవరు కనిపించలేదు. అంతలోనే ఒక మేకల కాపారి మేకలను మేపుకుంటూ నీడ కోసం అటు రాసాగాడు. హజ్రత్ అబూబకర్ రజి మరల ఇలా తెలిపారు. నేను ఆ వ్యక్తిని ఓ బాలుడా నీవు ఎవరి సేవకుడివి? అని అడిగాను. అందుకు అతడు ఖురైష్‌లకు చెందిన ఒక వ్యక్తి పేరు చెప్పాడు. ఆ వ్యక్తి తన యజమాని పేరు చెప్పగా, నేను అతనిని గుర్తుపట్టాను. ఆ తరువాత నేను ఆ వ్యక్తితో నీ మేకలలో పాలు ఇచ్చే మేకలున్నాయా? అని అడిగాను. అందుకు అతడు అవును అని సమాధానం ఇచ్చాడు. అప్పుడు నేను మా కోసం నీవు కొన్ని పాలను తీసుకరాగాలవా? అని అడిగాను. అందుకు అతడు తీసుకవస్తాను అని అన్నాడు. అందుకు నేను అతనితో పాలు తీసుకొని రమ్ము అని అన్నాను. అప్పుడు అతడు తన మేకలలో ఒక మేక కాలును పట్టుకున్నాడు. నేను పదుగును శుభ్రం చేయమని చెప్పాను. ఆ తరువాత నేను నా పర్యవేక్షణలోనే మేక పాలను పితికించి గిన్నేలో పోయించుకున్నాను. పాల చిక్కదనం తగ్గించడానికి నీళ్ళు కలిపాను. ఆ తరువాత ఆ పాలను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఇచ్చాను. మరికొన్ని కథనాలలో హజ్రత్ అబూబకర్ రజి పాలను తీసుకొని వెళ్ళిసరికి కూడ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం విశ్రాంతి తీసుకుంటూనే ఉన్నారు. వారికి భంగం కల్గించడం సమంజసం కాదని హజ్రత్ అబూబకర్ రజి భావించారు. అందుకే హుజూర్ (స) మేల్కొనే వరకు ఎదురు చూస్తూనే ఉన్నాను. మేల్కొన్న తరువాత పాలను అందిస్తూ వాటిని త్రాగమని చెప్పాను. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం తృప్తిగా త్రాగారు. ఆ దృశ్యాన్ని చూసి నేను సంతోషించాను అని అబూబకర్ రజి తెలిపారు. ఆ తరువాత నేను ఓ రసూలుల్లాహ్! ప్రయాణమయ్యే సమయం ఆసన్నమైనది అని విన్నవించు కున్నాను. అందుకు హుజూర్ (స) పదా వెళ్దాం అని అన్నారు. మరొక కథనములో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారే ఒక ప్రయాణాన్ని ప్రారంభించుదామా? అని అడిగారు. అందుకు అవును ఓ మా నాయకుడా! అని సమాధానం ఇచ్చినట్లు అలా మరల ప్రయాణం ప్రారంభించినట్లు గలదు. (సహి బుఖారి, కితాబుల్ ఫజాయిల్ అస్‌హాబున్నబి సల్లల్లాహు అలైహి వసల్లం బాబ్ మనాకిబుల్ ముహాజీరీన వ ఫజ్‌లిహిం హదీస్ 3652)( సుబులుల్ హుదా వర్రిషాద్, సంపుటి 3, పుట 243-244, జమాఅ అబువాబుల్ హిజ్రత్ ఇలల్ మదీనతు దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1993)

సురాఖ బిన్ మాలిక్ వెంబడించు వృత్తాంతం ఈ విధముగా గలదు. ఉరైకిత్ జి నుండి చాలా అనుభవం గల ఒక మార్గదర్శకుడి పర్యవేక్షణలో సముద్ర తీరపు ప్రాంతాల నుండి మదీనా వైపు ఈ ప్రయాణంను ప్రారంభించారు. ఈ మార్గం సాధారణముగా మదీనాకు వెళ్ళు మార్గంకు భిన్నముగా గలదు. మక్కా మరియు దాని చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి నగరాలలో గ్రామాలలో 100 ఒంటెల బహుమతిని ప్రకటించారు. కావున అనేకులు ఆ బహుమానాన్ని తామే దక్కించుకోవాలని ప్రయత్నించసాగారు. ఈ క్రమంలోనే సురాఖ బిన్ మాలిక్ ఇలా తెలిపాడు. తరువాత కాలంలో ఇతడు ఇస్లాంను స్వీకరించాడు. వారు ఇస్లాంను స్వీకరించిన తరువాత వారే స్వయముగా ఈ విషయాన్ని తెలియజేశారు. మా వద్దకు అవిశ్వాసులైన ఖురైష్‌ల రాయబారి వచ్చాడు. వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ అబూబకర్ రజిపై బహుమతిని ప్రకటించారు. వారి ఇరువురిని పట్టుకొచ్చిన లేదా చంపిన ఆ బహుమానం వారికి అప్పగించబడును.

సురాఖ మరల ఇలా తెలిపారు: నేను నా తెగ బనూ ముద్‌లిజ్ వారి సమావేశంలో కూర్చొని ఉన్నాను. ఒక వ్యక్తి మా ముందుకు వచ్చి మా ముందు నిలబడి ఉన్నాడు. మేము కూర్చొని ఉన్నాము. అతడు ఇలా అన్నాడు. ఓ సురాఖా! నేను సముద్రపు అంచున ఏదో నీడను చూశాను లేదా ముగ్గురు వ్యక్తుల బృందాన్ని చూశాను అని అన్నాడు. నా ఆలోచనల ప్రకారం అది ముహమ్మద్ (స) వారి బృందమే అయి ఉండవచ్చును కదా? .సురాఖా బిన్ మాలిక్ మరల ఇలా తెలిపాడు. అది ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి బృందమే అని నాకు ఖచ్చితముగా అనిపించినది. కాని నాకు లభించు బహుమానంలో ఇతరులు భాగస్వాములు కావడంను నేను తట్టుకోలేదు. అందుకే నేను వెంటనే ఆ సందర్భాన్ని నా చేతిలోకి తీసుకుంటూ ఆ వ్యక్తికి కనుసైగలు చేసి అతనిని మౌనంగా ఉండమని చెప్పాను.

ఆపై నేనే కాదు కాదు. అది ముహమ్మద్ స బృందం కాదు. ఎవరిని గూర్చి నీవు చెబుతున్నావో వారు కొద్ది సమయం ముందే మా ముందు నుండి వెళ్ళారు. వారు ఫలాన తెగకు చెందిన వారు. వారు తప్పిపోయిన తమ ఒంటెలను వెదుకుతున్నారు అని అన్నాను. మరల సురాఖ ఇలా తెలిపారు: ఇతరులకు అనుమానం రాకుండా ఉ ండడం కోసం కొద్ది సమయం వరకు నేను ఆ సమావేశంలో ఉన్నాను. ఆ తరువాత నేను నా సేవకురాలితో నా ఫలాన వెగంగా పరుగెత్తే గుర్రాన్ని ఇంటి వెనుక భాగం నుండి ఫలాన చోటుకు తీసుకొని రమ్మని, నా కోసం ఎదురుచూడమని చెప్పాను. కొంత సమయం తరువాత వారు స్వయముగా అక్కడికి చేరుకున్నారు. మరల సురాఖ ఇలా తెలిపారు: నేను చి ట్టి వేశాను. కాని ఆ ప్రయాణంనకు భిన్నముగా ఫలితము వచ్చింది. అయినా కూడ నేను లెక్క చేయకుండా గుర్రాన్ని వేగంగా పరుగెత్తిస్తూ వేగంగా ఆ బృందాన్ని పట్టుకోవడానికి ప్రయత్నించాను. అది హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం బృందమే అని నేను అర్థం చేసుకున్నాను. సురాఖ మరల ఇలా తెలిపారు: ప్రయాణాన్ని కొనసాగిస్తూ నేను చాలా త్వరగా ఆ బృందానికి సమీపంనకు చేరుకున్నాను. మరి కొద్ది దూరం ప్రయాణించినచో నేను వారిని పట్టుకునేవాడిని కాని అంతలోనే నా గుర్రంనకు ఏదో తగిలి క్రిందపడగా నేను కూడ క్రింద పడిపోయాను. అప్పుడు నేను లేచి నిలబడ్డాను. మరల చిట్టి వేశాను. అప్పుడు కూడ ఫలితము నా సంకల్పానికి భిన్నముగానే వచ్చింది. కాని నేను మాత్రం ఎట్టి పరిస్థితులలోనైన ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను వెనుకకు తీసుక పోవాలని, 100 ఒంటెలను బహుమతిగా పొందాలని నిశ్చయించుకున్నాను. మరల నేను లేచి నిలబడ్డాను. ఆపై గుర్రముపై స్వారి చేశాను. ఇప్పుడు ఎంత సమీపంనకు వెళ్ళాననగా నాకు కేవలం ముహమ్మద్ (స) అబూబకర్ రజిలే కాకుండా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏదో చదువుచున్న శబ్ధం కూడ వినిపించింది. అంతలోనే నా గుర్రం చాలా ఘోరంగా ఇసుకలోని దిగిపోయింది. నేను మరల క్రిందపడిపోయాను. ఆ తరువాత నేను గుర్రాన్ని కోపగించుకున్నాను. లేచి నిలబడ్డాను, అనగా గుర్రాన్ని తిట్టుకున్నాను. లేచి నిలబడ్డాను. గుర్రము స్వయముగా ఇసుకలో నుండి తన కాళ్ళను పైకి తీసుకోలేక పోవుచున్నది. చివరికి ప్రయత్నిస్తూ దాని కాళ్ళను బయటికి తీయగా దాని కాళ్ళకు ఉన్నటు వంటి దుమ్ము లేచి గాలిలో కలిసి చుట్టు కమ్ముకున్నది. ఎంతలోతుగా కాళ్ళు దిగిపోయాయనగా దాని కాళ్ళను బయటికి తీయగా దాని కాళ్ళకు ఉన్నటు వంటి మట్టి లేదా ఇసుక వలన దుమ్ములేచింది. మరల ఇలా తెలిపారు. అప్పుడు నేను మరల బాణాలతో శఖునాన్ని చూశాను. నా అయిష్టానికి అనుగుణముగానే వచ్చింది. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూబకర్ రజితో అతనికి ఏమి కావాలో తెలుసుకోఅని అన్నారు. అందుకు అతడు నేను సురాఖాను నేను మీతో మాట్లాడాలను కుంటున్నాను అని అన్నాను. అప్పుడు వారు ఆగిపోయారు. సురాఖా మరల ఇలా తెలిపాడు: మక్కా వారు మిమ్ములను ప్రాణాలతో గాని శవాలుగా గాని పట్టించినచో 100 ఒంటెల బహుమతిని ప్రకటించారు. నేను ఆ దురాశతోనే మిమ్ములను వెంబడించాను. కాని నాకు జరిగిన సంఘటనలను చూసిన తరువాత నేను మిమ్ములను వెంబడించడం సరికాదని అర్థమైనది. ఆ తరువాత అతడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు భోజన సామాగ్రిని కూడ ఇవ్వడానికి ప్రయత్నించాడు, కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వీకరించలేదు కాని మా గురించి ఎవరికి చెప్పకుము అని అన్నారు. అతడు కూడ వాగ్ధానం చేశాడు. ఆపై మరల ఇలా అన్నాడు. మీరు ఏదో ఒక రోజున తప్పకుండా రాజు అవుతారు అనే నమ్మకం నాకు కల్గింది. కావున ఆ సమయంలో నేను మీ సన్నిధికి వచ్చినప్పుడు నాతో గౌరవంగా వ్యవహరించుటకు నా కోసం ఏదైన వాక్యమును వ్రాసి ఇవ్వండి విన్నవించుకున్నాను. మరి కొన్ని కథనాలలో అతడు అభయహస్తాన్ని కోరుకున్నట్లు గలదు. అందుకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశాల మేరకు హజ్రత్ అబూబకర్ రజి మరొక కథనములో ఆమిర్ బిన్ ఫుహైరహ్ వ్రాసి ఇచ్చినట్లు గలదు. అప్పుడు అతడు ఆ అభయపత్రాన్ని తీసుకొని వెనుదిరిగి పోయాడు. (సహి బుఖారి, కితాబుల్ మనాకిబ్, బాబ్ హిజ్రత్ అన్నబి సల్లల్లాహు అలైహి వసల్లం ఇలల్ మదీనతు కథనము 3906)( సుబులుల్ హుదా వ ర్రిషాద్, సంపుటి 3, పుట 248, ఖిస్సతు సురాఖా రజి... దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1993)( ముహమ్మద్ రసూలుల్లాహ్ వల్లజీనా మఅఉ సంపుటి 3, పుట 64-65 ప్రచురణ మిసర్)

ఇన్షా అల్లాహ్ ఈ ప్రస్తావన ఇక ముందు కూడ కొనసాగుతుంది. రేపటి నుండి నూతన సంవత్సరం కూడ ప్రారంభమవుచున్నది. ఇన్షా అల్లాహ్.

అల్లాహ్ తాలా రాబోవు ఈ నూతన సంవత్సరాన్ని జమాఅత్ సభ్యులకు, జమాఅత్‌కు జమాఅత్ పరంగా కూడ అన్ని విధాలుగా శుభధాయకమును చేయును గాకా!. అన్ని రకాల చెడుల నుండి జమాఅత్‌ను కాపాడును గాకా! జమాఅత్‌కు వ్యతిరేకముగా శత్రువుల పన్నాగాలను, కుట్రలను నామరూపాలు లేకుండా చేయును గాకా!. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంతో అల్లాహ్ తాలా చేసిన వాగ్దానాలను మన జీవితంలో అధికముగా పూర్తి చేయును గాకా!అల్లాహ్ తాలా మనకు ఆ దృశ్యాలను చూపించుగాకా!. కావున చాలా దుఆలు చేయండి.

నూతన సంవత్సరంలో దుఆలతో అడుగు పెట్టండి. తహాజ్జుద్‌ను కూడ ప్రత్యేకముగా సల్పండి. కొన్ని మస్జిద్‌లలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మిగిలిన చోట్ల కూడ ఈ ఏర్పాట్లను చేయండి. వ్యక్తిగతంగా కూడ ఒకవేళ సామూహికముగా అవకాశం లేనిచో వ్యక్తిగతముగానైన సల్పండి. ఇళ్ళలో కూడ ప్రత్యేకముగా తహాజ్జుద్ ఏర్పాట్లు చేయండి. దుఆలు చేయండి. మొదట గుర్తుంచుకోవలసిన విషయమేమనగా నిరంతర దినచర్యగా మారవలెను. ఒకవేళ లేనిచో రేపటి నుండైన గాని లేదా ఈ రోజు రాత్రి నుండి గాని ప్రారంభించిన కూడ నిరంతరంగా అలవర్చుకోండి. అల్లాహ్ తాలా అందరికి ఇందుకు అవకాశమును కల్గించుగాకా!.

ఈ దుఆలను, దరూద్ షరీఫ్‌లను మరియు ఇస్తిఘ్‌ఫార్‌లను అధికముగా చదవండి. రబ్బనా లా తుజిఘ్ ఖులూబనా బఅద ఇజ్ హదైతనా వ హబ్‌లనా మిన్‌ల్లదున్‌కా రహమతన్ ఇన్నక అనంతల్ వహ్హాబ్ (ఆలే ఇమ్రాన్:) అనగా ఓ మా సంరక్షకుడా! నీవు మాకు మార్గదర్శకం చూపిన తరువాత మా హృదయాలను వంకర టింకరగా చేయకుము. మాపై నీ కరుణను కురిపించుము. నిశ్చయముగా నీవు చాలా అధికముగా అనుగ్రహించేవాడివి. మరల ఈ దుఆ చేయండి. రబ్బనఘ్ ఫిర్‌లనా జునూబనా వ ఇస్‌రాఫనా ఫి అమ్‌రినా వసబ్బిత్ అఖ్‌దామనా వన్ సుర్‌నా అలల్ ఖౌమిల్ కాఫిరీన్ (ఆలే ఇమ్రాన్: 148) ఓ మా ప్రభువా! మా పాపాములను క్షమించుము. మా విషయంలో మేము చేసుకున్న దౌర్జన్యాన్ని కూడ. మా అడుగులలో నిలకడను ప్రసాదించుము. అవిశ్వాసులకు వ్యతిరేకముగా మాకు సహకరించుము. అల్లాహ్ తాలా ప్రతి అహ్మదీయుడికి ఈ అవకాశంను కల్పించుగాకా!.

నమాజ్‌ల తరువాత నేను కొన్ని జనాజ నమాజ్‌లను చదివిస్తాను. ఇప్పుడు నేను వారిని గూర్చి ప్రస్తావించెదను. మొదటి ప్రస్తావన మలిక్ ఫారూఖ్ అహ్మద్ ఖోఖర్ గారిది. వీరు ముల్తాన్ జిల్లాకు అమీర్‌గా కొనసాగుచున్నారు. డిసంబర్ 18న 80 సంవత్సరాల వయస్సులో వీరు మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్. మృతుని తండ్రి మలిక్ ఉమర్ ఖోఖర్ గారు ముల్తాన్‌లో సంపన్నులుగా పిలువబడేవారు. మృతుని తల్లి సయ్యదా నుస్రత్ జహాఁ బేగం. వీరు సయ్యదా భేగం పేరుతో అందరికి పరిచయం. హజ్రత్ మీర్ ముహ్మద్ ఇస్‌హాఖ్ రజి గారి కుమార్తె. హజ్రత్ మలిక్ ఉమర్ అలీ గారు తమ యుక్త వయస్సులోనే అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి గారి కాలంలో ఖాదియాన్ చేరుకని వారు బైఅత్ చేయు భాగ్యమును పొందారు. మలిక్ ఉమర్ అలీ గారు త్వరగానే మృతి చెందారు. అప్పటికి మలిక్ ఫారూఖ్ అహ్మద్ గారు సుమారు 20లేదా 22 సంవత్సరాలలో ఉన్నారు. యువకులు. మలిక్ గారి భూములే గాకుండా కరాచీలో వ్యాపారం కూడ ఉండేది. ఆ వ్యాపారాన్ని వారు ఎంతో గొప్పగా నిర్వహించారు. తానే తన తల్లిని వారికి ఇద్దరు తల్లులు ఉన్నారు. ఆపై వారి చెల్లెలను, తమ్ములను కూడ వారు పెంచి పెద్ద చేశారు. మలిక్ ఫారూఖ్ ఖోఖర్ గారు చాలా కాలం వరకు ఖాయిద్ మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య జిల్లా ముల్తాన్‌గా సేవలందించారు. ఆ తరువాత ఖాయిద్ ఇలాఖా ముల్తాన్‌గా కూడ సేవలందించారు. 1980 నుండి85 వరకు ముల్తాన్ జిల్లా అమీర్‌గా కూడ సేవలందించారు. ఆ మధ్య కాలంలోనే వారు ముల్తాన్ నగరానికి కూడ అమీర్‌గా కొనసాగారు. మృతుని వివాహం 1968లో హజ్రత్ మిర్జా అజీజ్ అహ్మద్ గారి కుమార్తె దర్దానా సాహెబాతో జరిగింది. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మ వారి నిఖాను చదివించారు. అల్లాహ్ తాలా వారికి ఒక కుమారుడిని 5గురు కుమార్తేలను అనుగ్రహించాడు.

వారి శ్రీమతి ఇలా తెలిపారు: చాలా ప్రేమాభిమానాలు గల వ్యక్తి, ఇతరులను పట్టించుకునేవారు. చిన్న చిన్న విషయాలలో కూడ జాగ్రతలు పాటించేవారు. క్రమం తప్పకుండా తహాజ్జుద్‌ను చదివేవారు. నన్ను కూడ ప్రతి రోజు తహజ్జుద్ కోసం లేపేవారు. మృతి చెందిన రోజు కూడ వారు తహాజ్జుద్‌ను చదివారు. ఆ తరువాత ఫజర్ నమాజ్ చదివి పడుకున్నారు. ఎల్లప్పుడు వజూతో ఉండుటకు ప్రయత్నించేవారు. మరల ఇలా తెలిపారు: వారు అమీరుగా నియమించబడడానికి ముందు నుండే ఏ అహ్మదీయుడికైన ఏదైన సమస్య వచ్చినచో లేదా ఏదైన పని పడినచో వారి ఫోన్ ఏ సమయంలో వచ్చిన కూడ వెంటనే ఆ పని కోసం సిద్దపడేవారు. మరల ఇలా తెలిపారు. అమీర్ గా నియమించబడిన తరువాత ఎప్పుడు అవసరం వచ్చిన భోజనం

మరియు టీ కోసం సిద్ధంగా ఉండమని చేప్పారు. ఎప్పుడైన అతిథి రావచ్చును అని తెలిపేవారు. మా ఇంటికి అతిథులు రాకుండా ఉన్న రోజు లేదా ఎవరో ఒకరు మా ఇంట్లో ఉండని రోజు అంటు ఉన్నట్లుగా నాకు గుర్తులేదు. కొంత మంది మురబ్బీలను కూడ తమ ఇంట్లో బస చేయించేవారు. ఇళ్ళు మొత్తం కార్యాలయం కోసం ఉపయోగించేవారు. విశాల దృక్పథం గలవారు, మనస్ఫూర్తిగా అభిమానించేవారు. అహ్మదీయేతర బంధువులు మరియు ఖోఖర్ వంశీయులందరు వారిని చాలా గౌరవించేవారు. అభిమానించేవారు. వారు ఎల్లప్పుడు వారికి సహకరిస్తూ ఉండేవారు. అల్లాహ్ తాలా దయ వలన ఖుర్ఆన్ కరీంను చాలా గొప్పగా పారాయణం చేసేవారు. మరల ఇలా తెలిపారు: నేను పారాయణం చేస్తున్నప్పుడు వారు ఖుర్ఆన్ మజీద్‌ను చూడకుండానే నా పారాయణంను సరి చేసేవారు.

మృతుని కుమారుడు తల్హా ఇలా తెలిపారు: వారు తమ ఇద్దరు తల్లులను చాలా బాగా చూసుకున్నారు. ఎన్నడు కూడ భేదభావాలను చూపలేదు. తమ సోదర సోదరీమణులందరి వివాహాన్ని వారే చేయించారు. వారి ఇళ్ళు కూడ వారి మనస్సు వలే ఎల్లప్పుడు అందరి కోసం తెరచి ఉండేది. ప్రత్యేకించి జమాఅత్‌కు చెందిన జీవిత సమర్పితులకు. వారి మరొక ఇళ్ళు ప్రక్క వీధిలో ఉండేది. దానిని గూర్చి వారు ఇది ప్రత్యేకించి జమాఅత్ సభ్యుల కోసమే నిర్మించాను అని అనేవారు. ఎన్నడు కూడ ఎవరిని తిరస్కరించలేదు. ఎవరైన అక్కడ ఉండదలచినచో ఉండుటకు అనుమతిని ఇచ్చేవారు. మరల ఇలా తెలిపారు. 1984 తరువాత జమాఅత్ ఆర్డినెన్స్ మరియు పరీక్ష కాలంలో అల్లాహ్ తాలా దయవలన వారికి ఉన్నటు వంటి ధైర్యంతో ముల్తాన్ నగరం మరియు జిల్లా వ్యాప్త అహ్మదీయులందరికి ఎల్లప్పుడు ధైర్యాన్ని నింపేవారు. ఎన్నడు కూడ నిరాశ నిస్పృహలకు గురి కానివ్వలేదు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్‌ర్రాబేహ్ రహ్మ ప్రస్థానం చేసిన సమయంలో అల్లా హ్ తాలా అనుగ్రహం వలన వారికి హుజూర్ అన్వర్ బృందంలో పాల్గొను భాగ్యం కూడ లభించినది. ఒక సందర్భములో ఒక చోట వారు ఆ బృందాన్ని నడిపించారు కూడ. సరైన మార్గంను సూచించారు. మరల వారి కుమారుడు ఇలా వ్రాసాడు. మా తండ్రి గారు అమీర్‌గా కనసాగిన సమయంలో మా ఇళ్ళు ఇళ్ళులా గాకుండా ఒక కార్యాలయం గా అనిపించేది. చాలా అందముగా కనిపించేది. వ్యవసాయ సంబంధిత పనులను వారు తమ చిన్న సోదరుడికి అప్పగించారు. తమ మిగిలిన సమయాన్ని ధార్మిక సేవ కోసం ఉపయోగించారు. మోహమాటం లేకుండా ప్రతి ఒక్కరు వచ్చేవారు. నిర్మోహమాటం గల స్వభావం గలవారు. అహ్మదీయేతరులకు కూడ ఆర్థిక సహాయం చేసేవారు. మరల ఇలా తెలిపారు. జనాజలో కొందరు బంధువులు కూడ వచ్చారు. వారు ఏడుస్తూ ఇలా అన్నారు. మేము అనాధలం అయిపోయాము. ఎందుకనగా వారికి మృతుడు సహాయం చేసేవారు. మరల ఇలా తెలిపాడు. ఎల్లప్పుడు నమాజ్ చేయాలని మమ్ము సూచించేవారు. ప్రత్యేకించి ఫజర్ నమాజ్‌కోసం. వారి చిన్న కుమార్తె ఫాయిజా ఇలా తెలిపారు: తండ్రి గారు అల్లాహ్‌పై పెంచుకున్న నమ్మకం మాకు ఒక ఉదాహరణ. అన్ని రకాల కాలాలను చూశారు. యుక్త వయస్సులోనే అనాధుడైనాడు. అన్ని రకాల క్లిష్ట పరిస్థితులను చూశాడు. పేదరికం. సంపన్నం. కాని నేను బాల్యం నుండి చూసినదేమనగా అల్లాహ్ పై తండ్రిగారు చాలా నమ్మకాన్ని చూపేవారు. నా ప్రతి పని అల్లాహ్‌యే చక్కదిద్దును అని అనేవారు. మరల ఇలా అన్నారు. తండ్రిగారికి ఖిలాఫత్ పట్ల చాలా ప్రేమాభిమనాలు ఉండేవి. ఖిలాఫత్‌ను గూర్చి ప్రస్తావించినప్పుడు ఏడ్చేవారు. ఒక ఆపద కూడవారిపై పడింది. దానిని కూడ వారు చాలా సహనంతో దుఆలతో ఎదుర్కొన్నారు.

వారి చిన్న సోదరుడు మలిక్ తారీఖ్ అలీ ఖోఖర్ రెండవ తల్లి కుమారుడు ఇలా తెలిపారు: నా 9 సంవత్సరాల వయస్సులో మా తండ్రి చనిపోయాడు. ఆ సమయంలో నా ఈ సోదరుడు మలిక్ ఫారూఖ్ గారికి 22 సంవత్సరాల వయస్సు. యుక్త వయస్కుడే అయినా కూడ మమ్ములను ఒక తండ్రిలా పెంచాడు. నా జీవితంలో ఎన్నడు కూడ తండ్రి లేడనే ఆలోచననే కల్గించలేదు. మరల ఇలా వ్రాసారు: అహ్మదీయేతల బంధువులపై వారి ప్రభావం చాలా బాగా ఉండేది. వారి మంచి చెడులను కూడ వారు చూసుకునేవారు. అనేక అహ్మదియ్య కుటుంబాలను వారు పోషించేవారు. అనేక మంది పిల్లలకు చదువులు నేర్పించి ఉద్యోగ అవకాశాలను కల్పించాడు. మరల వారు ఇలా వ్రాసారు: నా సోదరుడు అవసరం ఉన్న ప్రతీ వ్యక్తికి నగదును బదులుగా ఇచ్చేవాడు. ఎన్నడు కూడ తిరిగి ఇచ్చివేయమని కోరలేదు. ఎల్లప్పుడు అది ఒక ఉపకార నగదుగానే వారికి ఇచ్చేవారు.

| **అహ్‌దీస్ బోధనలు** | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **“ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు.”** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |
|---|---|

**దుఆ ఆశించువారు:** ***Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)***

చాలా మంది నూతన అహ్మదీయులు ఇలా తెల్పినారు: మేము అహ్మదియ్యత్‌లో చేరిన తరువాత మలిక్ ఖోఖర్ గారు మమ్ములను తమ వారిలా కాపాడుకుంటూ వచ్చారు. మా అవసరాలన్నింటిని చూసుకునేవారు. 80 సంవత్సరాల వయస్సుకు చేరుకున్న కూడ గత రెండు సంవత్సరాల క్రితం నుండి నా ఆస్థియొక్క వాటాను చెల్లించాలనే చింతన నాకు ఉన్నదని అనేవారు. ఆస్థికి సంబంధించిన అధిక భాగాన్ని చెల్లించారు. కొంత మేరకు మాత్రమే మిగిలి యున్నది. అల్లాహ్ తాలా వారి పిల్లలకు మిగిలిన భాగాన్ని చెల్లించు భాగ్యమును కల్పించుగాకా!.

వారి సోదరి తాహిరా ఇలా వ్రాసారు: ఆమే కూడ రెండవ తల్లికి జన్మించిన వారు. నా సోదరుడు ఎల్లప్పుడు నాతో ఒక ప్రేమా ఆప్యాయతలు గల తండ్రి వలే వ్యవహరిస్తూ వచ్చాడు. అన్నిటికన్న గొప్ప విషయమేమనగా, వారు ఎన్నడు కూడ సొంత మరియు సవితి తల్లి పిల్లలు అనే వ్యత్యాసాన్ని చూపలేదు. సోదర సోదరీమణులందరిని సమానంగా చూసుకుంటూ వచ్చాడు. ఇద్దరు తల్లులను కూడ సమానంగా చూశారు. మా తల్లులు వేరు అనే ఆలోచననే ఎన్నడు మాకు రాకుండా చూసుకున్నాడు. మరల ఇలా తెలిపారు: నిజానికి వారు తండ్రి స్థానంలోనే నిలబడ్డారు. ఏ విధముగానైతే ఒక తండ్రి ఎంతో మౌనంగా తన కూతురు సు:ఖ దు:ఖ్ఖాలను పంచుకుంటారో ఆ విధముగానే పంచుకున్నారు. మరల వారి కుమార్తె నమూద్ సహర్ ఇలా తెల్పినది. మా తండ్రి గారి జీవితంలో కొన్ని విషయాలు ప్రత్యేకతను కల్గి యుండేవి. పదే పదే గుర్తుకు వస్తుంటాయి. వాటిలో ప్రత్యేకమైనవి వారి ఆతిథ్య విధానం, ప్రజలను అభిమానించడం. మరల ఇలా తెలిపారు: అతిథులు ఎలా ఉండేవారనగా ఇంట్లో భోజనం సిద్దం అయ్యేసరికి అతిథులు వచ్చేవారు. తినడానికి ఇంట్లో అందరు ఎదరు చూస్తుండగానే ఆ భోజనం అతిథుల కోసం బయటికి తీసుకవెళ్ళేవారు. అప్పుడు ఇంట్లో వారు కేవలం కోడి గ్రుడ్లను ఉడికించుకొని తినేవారు. మరల ఇలా తెలిపారు: జీవితంలో చాలా తప్పులు జరుగుతుంటాయి. మానవులు తప్పొప్పులు చేస్తుంటారు. వాటి వలన కొన్ని సమస్యలు కూడ వస్తాయి. కాని ఎన్నడు కూడ వారు ఖిలాఫత్‌ను గూర్చి ఎలాంటి విషయాలను మాట్లాడేవారు కాదు. ఖలీఫా గారు తప్పుడు తీర్పునిచ్చారనే భావనను ఎన్నడు మాలో కలుగనివ్వలేదు. ప్రతి శుక్రవారం మా ఇంట్లో జుమా ప్రసంగాన్ని వినేవారము. జమాఅత్‌తో అనుబంధాన్ని పెంచుకోవడానికి ప్రత్యేకశ్రద్ధను చూపించేవారు. అల్లాహ్ తాలా వారిని కరుణించుగాకా!, దయ చూపు కాగా! వారి పిల్లలకు సహనంను ధైర్యంను ప్రసాదించుగాకా! వారికి కూడ సత్కార్యములను ఆచరించు భాగ్యమును కల్పించుగాకా!.

ప్రస్తావించబడు మరొక మృతుడు రహ్మతుల్లాహ్ గారు. వీరు ఇండోనేషియాకు చెందినవారు. 66 సంవత్సరాల వయస్సులో వీరు మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. తూర్పు జావాలో వారు జన్మించారు. 1980లో ఇండోనేషియా జమాఅత్‌కు చెందిన మాజి ప్రచార సెక్రటరీ గౌ॥ సుయూతి అజీజ్ అహ్మద్ గారి ద్వారా వారు బైఅత్ చేసి జమాఅత్‌లో చేరినారు. 1993లో వసియ్యత్ చేశారు. అక్కడ కరంగ్ తెంగా జమాఅత్ ఉన్నది. తమ మరణం వరకు వారు జమాఅత్‌కు సేవల చేయు భాగ్యంను కల్గించాడు. వారి గుర్తుగా వారి శ్రీమతితో పాటు ముగ్గురు పిల్లలు మరియు ఆరుగురు మనుమలు ఉన్నారు.

వారి శ్రీమతి ఇలా వ్రాసారు: మృతుడు ఒక స్వప్నాన్ని చూశాడు. అందులో వారు తనకు తానే ప్రజల సమూహం మధ్యలో వరుసలలో నిలబడి యున్నారు. వారు స్వప్నంలో మరొకరిని అడిగారు. నేనే ఏ వరుసలో నిలబడాలి. ఎవరో ఒక వరుస వైపు చూపారు. అందులో ఒక ప్రవితమైన వ్యక్తి ఉన్నాడు. మృతుడు ఆ పవిత్రుడిని గుర్తు పట్టలేక పోయాడు. కొద్ది సమయం తరువాతయే తెలిసినదేమనగా వారు ఆ స్వప్నంలో చూసిన పవిత్రమైన వ్యక్తి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు. ఆ కారణంతోనే మృతుడు జమాఅత్ స్వచ్ఛమైనదని గట్టిగా విశ్వసించేవారు.

| **అహ్‌దీస్ బోధనలు** | **“ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను.” అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

**దుఆ ఆశించువారు:** ***Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)***

ఆ తరువాత బైఅత్ చేశారు. వారి కుమార్తే మరల ఇలా వ్రాసారు: మృతుడు బైఅత్ చేసిన తరువాత ప్రాంతీయ జమాఅత్‌కు మరియు ప్రాంతీయ మజ్లిస్ అన్సారుల్లాహ్‌కు సేవలందిస్తూ వచ్చారు. జమాఅత్‌పై వ్యతిరేకులు దాడి చేసినప్పుడు, హెచ్చరించినప్పుడు మృతుడు ఎంతో ధైర్యముగా జమాఅత్ వైపు నిలుస్తూ వారి దాడులను త్రిప్పి కొట్టసాగారు. చాలా దాణ గుణం గలవారు. ఎవరైన ఏదైన సహాయంను ఆర్జించినచో వారికి తప్పకుండా సహాయంను అందించేవారు. వారి మూడవ కుమార్తే ఇలా వ్రాసారు: ఖిలాఫత్ పట్లచాలాప్రేమాభిమానాలను కల్గి ఉండేవారు. ఎంతో విధేయతతో నడుచుకునేవారు.

ఇండోనేషియాకు చెందిన అమీర్ అబ్దుల్ బాసిత్ గారు ఇలా వ్రాసారు: ఖిలాఫత్ మరియు జమాఅత్ పట్ల చాలా ప్రేమాభిమానాలు ఉండేవి. మరల ఇలా తెలిపారు: అక్కడి పశ్చిమ జావాలో ఒక నగరం ఉన్నది. అక్కడ కొన్ని సార్లు వ్యతిరేకులు మన మస్జిద్‌పై దాడి చేశారు. ప్రాంతీయ అధికారులు మన జమాఅత్ కార్యక్రమాలను అడ్డుకోసాగారు. ఆ సమయంలో రహ్మతుల్లాహ్ గారు ఎంతో ధైర్యంను ప్రదర్శిస్తూ వ్యతిరేకులను మరియు ప్రాంతీయ ప్రభుత్వాన్ని ఎదురించారు. వారి అభ్యంతరాలకు జవాబులు ఇచ్చేవారు. మృతుని ప్రయత్నం ద్వారా అక్కడ నేడు జమాఅత్ పటిష్టముగా ఉన్నది. ఎలాంటి నిబంధనలు విధించలేదు. అల్లాహ్ తాలా వారిని క్షమించుగాకా! కరుణించుగాకా! వారి పిల్లలకు కూడ సత్కార్యములను ఆచరించు భాగ్యమును కల్పించుగాకా!.

మరొక ప్రస్తావన అల్ హాజ్ అబ్దుల్ హమీద్ టాక్ గారిది. వీరు యారిపూర కశ్మీర్ కు చెందినవారు. డిసంబర్ 24న 94 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వారు వసియ్యత్ చేశారు. వారి కుమారుడు ముహమ్మద్ అక్రం టాక్ యారి పూర గారు వారి ప్రాంతానికి చెందిన ప్రారంభ అహ్మదీయులు. మృతుడు చాలా పుణ్యాత్ముడు. సున్నిత మనస్థత్వం గలవారు. అందరిలో కలసిపోయేవారు. ప్రతి ఒక్కరి అభిమానంను చురగొన్నవారు. మౌన స్వభావం గలవారు. చాలా కాలం జమాఅత్‌కు సేవలందించారు. జమ్ము కశ్మీర్‌కు రాష్ట్ర అమీర్‌గా, కశ్మీర్‌కు జిల్లా అమీర్‌గా, నాజిం అన్సారుల్లాహ్ గా కూడ సేవలందించు భాగ్యమును పొందారు. ప్రాంతీయా జమాఅత్‌లో కూడ చాలా పదవులలో సేవలందించారు. చాలా సంవత్సరాల వరకు అంజుమన్ తహ్‌రీకే జదీద్ భారత్‌కు విశిష్టమైన సభ్యునిగా, సేవకునిగా సేవలందించారు. వారి కాలంలో రాష్ట్ర అమారత్ మధ్య కాలంలో 1987లో కశ్మీర్‌లోయలో 5 జమాఅత్ స్కూళ్ళను ప్రారంభించారు. ఎన్నో మస్జిద్‌లను, మిషన్ హౌజ్‌లను నిర్మించు క్రమంలో వారు చాలా కృషి చేశారు. నవయువకుల విజ్ఞాన సామర్థ్యాన్ని పెంచడానికి, వారిని విద్యావంతులుగా తీర్చి దిద్దడానికి అనేక వృత్తులను నేర్పించారు. యారిపూర ప్రాంతంలోనే గాకుండా సమాజిక సేవలో కూడ ముందుండడం వలన ప్రజలు వారిని చాలా గౌరవించేవారు. అల్లాహ్ తాలా వారిని మన్నించుగాకా! వారి తదుపరి వారసులను కూడ పుణ్యాత్ములుగా, సద్గుణాలు గలవారిగా తీర్చుదిద్దుగాకా! సేవలందించు భాగ్యమును కల్పించుగాకా!.

(ఆమీన్).

"అల్లాహ్ సంతానము శిక్షణ కొరకు ఇతర పద్ధతులను సృష్టించవచ్చును. కాని తల్లిదండ్రులే శిక్షణ ఇవ్వవలెనని అతడు చెప్పెను. వీరు ధర్మమునకు ఉపయోగపడుటకు తమ స్థితి ప్రకారము గొప్ప ఉద్ధేశమును పొందుటకు వినియోగించుము. తమ పిల్లలు ధార్మిక పనులకు ఉపయోగపడే విధముగా శిక్షణనిచ్చుట అహ్మదీ తల్లిదండ్రుల అతి పెద్ద కర్తవ్యము. అప్పుడే ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యతనిచ్చు విషయము, ప్రతిజ్ఞ పూర్తి అగును. ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యతనిచ్చు ఆలోచన వారికి బాల్యము నుండే కలిగేటట్టు శిక్షణ ఇవ్వుము. అల్లాహ్ ఈ విషయములను మనకు అప్పగించి పరీక్షించును, బహుకరించును కూడ".

(ఖుత్బా జుమా 17 అక్టోబర్ 2014)

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | **"అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. "** **(జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018)** |
|---|---|

దుఆ ఆశించువారు: ***Darga sb, jamat AhmadiyyaVizag (A.P)***

జీవితాంకిత ప్రాముఖ్యత,

జామిఅ అహ్మదియ్యలో విద్యాభ్యాస శుభములు

(ఆలె ఇమ్రాన్: 105) అనగా మీలో కొందరు ఒక సంఘముగా ఏర్పడి ప్రజలను ఉత్తమత్వము వైపు ఆకర్షించి ఉత్తమత్వమును నేర్పి దౌష్ట్యము నుండి దూరముగా నుండు నట్లు చేయవలెను. ఇట్టి వారికే విజయము చేకూరును

అనగా దేవుని కొరకు అంకితమగుట, దేవుని ఇష్టముకై తన ఇష్టమును వీడుటయే ఇస్లాం.

దేవుని కొరకు సర్వమును అంకితము చేసినవారే అతన్ని ప్రేమింతురు.

అల్లాహ్‌ను ఆరాధించుట, సర్వము అతనికే అంకితము చేయుట మానవ జీవిత జన్మ ఉద్దేశము. మరో రకంగా దేవుని కొరకు జీవితమును అంకితము చేయుట అని అనవచ్చును. ప్రతి యుగములో ఈ దైవ అంకిత ప్రాముఖ్యత, అవసరము యుండెను. అవతరించిన సందేశహరులందరు జీవితము అంకితము చేసిన వారే. వారు దైవాంకిత సజీవ రూపములను నెలకొల్పి బలిదానము, త్యాగ ఉత్తేజమును మానవుల హృదయములలో గట్టిగా నెలకొల్పిరి. తద్వారా మానవుడు తన ప్రియమైన ప్రాణమును త్యాగము చేయుటకు కూడ వెనుకాడలేదు.

శ్రోతలారా! జీవితము అంకితము చేయు ఆరంభము దేవుని ఈ ఆజ్ఞ أَلَسْتُ بِرَبِّكُمْ తో అయ్యెనని పవిత్ర ఖుర్‌ఆన్ ద్వారా తెలియును. ఇటుల తన ప్రేమపూర్వక భావమును మానవుని హృదయములో ఏర్పరచి ఆ భావమును పెంపొందించుటకు తన ప్రతినిధి హజ్రత్ ఆదమ్‌ను భూమికి పంపెను. వారు దేవుని పిలుపును స్వీకరించిరి. అల్లాహ్ ప్రేమలో నిమగ్నమై తన పూర్తి జీవితమును అంకితము చేసిరి. ఇటులనే అబుల్ అన్బియా హజ్రత్ ఇబ్రాహీమ్ అలైహిస్సలాం ఈ మార్గములో ఎంతటి గొప్ప త్యాగములు సమర్పించిరనగా ప్రపంచము మనుగడ సాగించునంత వరకు వారి కొరకు దయానుగ్రహ ప్రార్థనలు చేయుట విశ్వాసుల సమూహముపై విధించబడెను. అల్లాహ్ ఆదేశము మేరకు తమ ప్రియమైన సతీమణి, గారాల కుమారుని జీవితము, మరణమును లెక్క చేయకుండా నీరు, నీడ లేని ఎడారి ప్రాంతములో వదులటయే కాక సంపూర్ణ విశాల హృదయముతో وَجَّهْتُ وَجْهِيَ لِلَّذِي فَطَرَ السَّمَاوَاتِ وَالْأَرْضَ حَنِيفًا అనగా నేను భూమ్యాకాశములను పుట్టించిన వాని వైపు ఆకర్షింపబడుచు, నా శ్రద్ధను మళ్లించితినని తెలిపి أَسْلَمْتُ لِرَبِّ الْعَالَمِينَ అనగా నేను సర్వలోక నాథునికి విధేయుడనని ప్రకటించిరి. జీవితాంకిత మైదానములో ఇబ్రాహీమ్ కుమారుడు హజ్రత్ ఇస్మాయీల్ త్యాగము కూడ సాటిలేని త్యాగము. హజ్రత్ ఇబ్రాహీమ్ ఈ దృఢసంకల్ప కుమారుడు ఎగిరి దునికే వయస్సునకు చేరినప్పుడు తన వృద్ధ తండ్రి దైవస్వప్నమును బాహ్య రూపంలో పూర్తి చేయుటకు తన ప్రియమైన ప్రాణ త్యాగమును ఈ పదములలో సమర్పించిరి. يَا أَبَتِ افْعَلْ مَا تُؤْمَرُ سَتَجِدُنِي إِنْ شَاءَ اللَّهُ مِنَ الصَّابِرِينَ (అస్సాఫ్ఫాత్:103) అనగా ఓ నా తండ్రి! నీకు ఆదేశించునట్లు చేయుము. అల్లాహ్ కోరినచో నీవు నన్ను నిశ్చయముగా సహనము వహించు వారిలో పొందెదవు.

ఈ ప్రత్యేక సందేశహరులలో ప్రథమ స్థానము మన ప్రియతమ నాయకులు విధేయతార్థులు ఖాతమున్నబియ్యీన్ హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం కలిగియుండిరి. వారు దైవ మార్గములో జీవితాంకిత భావమును అత్యున్నత స్థాయికి చేర్చిరి. పవిత్ర ఖుర్‌ఆన్ వారి హృదయ భావాలను, ఆత్మ పిలుపును శాశ్వతముగా ఈ అక్షరములలో భద్రపరచెను.

(అల్ అన్‌ఆమ్:163) అనగా నీవు ఇట్లనుము. నా ఆరాధన, నా బలిదానములు, నా జీవితము, నా మరణము సర్వలోకాల ప్రభువైన అల్లాహ్ కొరకే.

ఈ కాలములో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆధ్యాత్మిక సుపుత్రుడు, సంపూర్ణ దాసుడు, నిజమైన ప్రేమికుడు హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాం మరల జీవింపజేసి చూపిరి. తమ ప్రియమైన యజమాని అడుగుజాడలో నడుచుచు ఇస్లాం జీవితము కొరకు తమ ప్రాణము, ధనము, గౌరవము, తమ సర్వ శక్తులు, సామర్థ్యములు ఇట్లనుచు అంకితము చేసిరి.

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

అనగా ఒక లక్ష సార్లు నాకీ ప్రాణమివ్వబడినా ఈ మార్గములోనే అంకితము చేయుదును.

అంకితములో అనన్య శుభములు, అనంత లాభములు గలవు. అందుకే సందేశహరులు తమ దైవ కార్య పరిపూర్ణత పరంపరలో అంకితపు లాభములు, శుభములను తమ ఉనికి వరకే పరిమితము చేయక ప్రతి కాలములో 'అల్లాహ్ కొరకు నా సహాయకులెవరు' అని ప్రకటించి, విశ్వాసుల సమూహము దైవ ధర్మము కొరకు తమ జీవితములను అంకితము చేయవలెనని పిలుపునిచ్చిరి. విశ్వాసులలోని ఒక వర్గము సదా సందేశహరుని పిలుపును స్వీకరించి తమ జీవితములను సమర్పించిరి.

జీవితాంకిత ప్రేమికులలో సదుద్దేశముతో సమర్పించిన హజ్రత్ ఆదమ్ అలైహిస్సలాం కుమారుడి జీవితాంకిత మనోహర అంగీకారమును فَتُقُبِّلَ مِنۡ أَحَدِهِمَا (అల్ మాయిదహ్:28) అనగా ఒకని బలి స్వీకరించబడెను అను ప్రేమ పూర్వక పదములలో పవిత్ర ఖుర్ఆన్ ప్రస్తావించెను. అనంతరం పవిత్ర తల్లి హజ్రత్ మర్యమ్ అలైహస్సలాం సంతానమును అంకితము చేయు ఉత్తేజమును పవిత్ర ఖుర్ఆన్ فَتَقَبَّلَهَا رَبُّهَا بِقَبُولٍ حَسَنٍ (ఆలె ఇమ్రాన్:38) అనగా ఆమె ప్రభువు ఆమెను ఉత్తమముగా స్వీకరించెను. అను పదములలో కొనియాడెను. ఇటువంటి అసాధారణ త్యాగ ఉదాహరణలున్నను మనము రసూలె అక్రమ్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర కాలమును చూసినప్పుడు ప్రవక్త అనుచరులు ఈ విశ్వాసపు హక్కును ఎంత గొప్పగా నిర్వర్తించిరనగా సింహాసనాధీశుడైన అల్లాహ్ వారి గురించి رَّضِيَ اللّٰهُ عَنۡهُمۡ وَرَضُوا عَنۡهُ (అల్‌బయ్యినహ్:9) అనగా అల్లాహ్ వారితో రాజీ పడెను. వారు అతనితో రాజీ పడిరని సాక్ష్యమిచ్చినట్లు తెలియును.

అంకితపు కథ ఇక్కడితోనే ముగియదు. وَآخَرِينَ مِنۡهُمۡ భవిష్యవాణి ప్రకారము తన ప్రత్యేక దయానుగ్రహముతో అల్లాహ్ అహ్మదియ్య సంస్థ రూపంలో విశ్వాసుల ఒక సమూహమును సిద్ధము చేసెను. ప్రవక్త (సల్లం) అనుచరుల వలె మహా గొప్ప ఉదాహరణలను మరల నెలకొల్పుటయే కాక ప్రతి ఉదయించు దినము وَلَلۡآخِرَةُ خَيۡرٌ لَّكَ مِنَ الۡأُولَىٰ (అజ్జుహా:5) అనగా నిశ్చయముగా పరలోకము నీ కొరకు ప్రతి మొదటి స్థితి కంటే ఉత్తమమైనది. ఆచరణాత్మక విశ్లేషణ అగుచు అంకిత మైదానములో جان دی دی ہوئی اُسی کی تھی حق تو یہ ہے کہ حق ادا نہ ہوا అతడే ప్రాణమిచ్చెను. కాని సరైన హక్కు చెల్లించలేదని ప్రకటించుచు ప్రాణ, ధనమే గాక అన్ని రకాల త్యాగములను దైవ మార్గములో సమర్పించుచు విశ్వసనీయతపు నూతన అధ్యాయమును లిఖించుచున్నారు. وَذَالِكَ فَضۡلُ اللّٰهِ۔ فَالۡحَمۡدُ لِلّٰهِ عَلَىٰ ذَالِكَ.

శ్రోతలారా! హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను అల్లాహ్ ఇస్లాం పునరుజ్జీవము కొరకు, ఇస్లాం వ్యాప్తికి, ఇస్లాం విజయమునకు పంపెను. ఇస్లాం మూలమును ప్రపంచములో మరల స్థాపించుటకు తమ సంస్థను పదే పదే ఇట్లు ఉపదేశించిరి. ఇందుకు జీవితాంకిత మైదానములో మనము గొప్ప గొప్ప త్యాగములు సమర్పించుటను ఇస్లాం విజయము మనతో కోరును. ఇస్లాం విజయ ఆసక్తికర దృశ్యమును మనముందుంచుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు ఉపదేశించిరి.

"సత్యము జయించును. గతములో వచ్చిన తాజాదనపు, కాంతివంతమైన రోజు ఇస్లాం కొరకు మరల వచ్చును. గతములో ఉదయించినట్లు ఆ సూర్యుడు సంపూర్ణముగా మరల ఉదయించును. కాని ఇప్పుడే కాదు. ప్రయత్నము, కష్టముతో మన కాలేయము రక్తసిక్తము కానిదే, దాని కొరకు సర్వ విశ్రాంతులను మనము పోగొట్టు కోనిదే, ఇస్లాం కొరకు సర్వ అవమానములను స్వీకరించనిదే ప్రత్యక్ష్యము కాకుండా ఆకాశము దానిని నిరోధించును. ఇస్లాం జీవించుటకు మనతో ఒక దానమును కోరుచున్నది. అదేమిటి ? ఈ మార్గములోనే మనము మరణించుట. ఈ మరణముపైనే ఇస్లాం జీవితము, ముస్లిముల జీవితము, అల్లాహ్ ఉనికి ప్రకాశము ఆధారపడి యున్నది. దీని పేరే మరో రకంగా ఇస్లాం అనబడును".

(ఫతహ్ ఇస్లాం - రూహాని ఖజాయిన్ సంపుటి 3 పుట 10-11)

శ్రోతలారా! ఇస్లాం కొరకు జీవితమును అంకితము చేయు కోరిక, ఉత్సాహము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు యుండెను. జీవితమును అంకితము చేయుటలో అల్లాహ్ వారికి ప్రత్యేక ఉత్తేజము ప్రసాదించి యుండెను. దానిని వారిట్లు తెలిపిరి.

"స్వయాన నేను ఈ మార్గములో అనుభవము గలవాడిని. కేవలము అల్లాహ్ అనుగ్రహము, శుభముతో నేనీ అభిరుచి, సారస్వముతో ఎంతో ఆనందము పొందినాను. దైవ మార్గములో జీవితమును అంకితము చేయుటకు మరణించి మరల బ్రతికినచో, మరల మరణించి మరల బ్రతికినచో ప్రతి సారి నా ఉత్సాహము అభిరుచితో పెరుగుచూనే పోవును". (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 370)

ఏదో ఒక రూపంలో జీవితమును అంకితము చేయు వ్యవస్థ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలము నుండే అహ్మదియ్య సంస్థలో కొనసాగుచున్నది. ద్వితీయ ఖలీఫా హయాంలో ఇందులో ఒక క్రమ పద్ధతి ఏర్పడినది. ఈ పద్ధతిని నూతన వైభవముతో ఏర్పరచుచు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబె రహ్మహుల్లాహ్ అన్‌హు తమ దూరదృష్టితో భవిష్యత్తులో ఇస్లాం ప్రచార మైదానములో అవసరమగు అసాధారణ అవసరాలను గుర్తించుచు క్రీ.శ.1987 లో 'వఖ్ఫె నౌ' (జీవితాంకిత) పథకమునకు బీజము వేసిరి. اَلۡحَمۡدُ لِلّٰهِ. నేడీ బీజము ఒక మహా వృక్షముగా ఎదిగినది. మొత్తము ప్రపంచము నుండి వేలాది సంఖ్యలో జీవితాంకితులు ఇస్లాం సేవకు కంకణం కట్టుకొన్నారు.

నేడు భూభాగంపై ఒక్క అహ్మదియ్య సంఘములోనే తల్లులు హజ్రత్ మర్యమ్ ఆదర్శమును జీవింపజేయుచు జన్మించక ముందే తమ పిల్లలను దైవ మార్గములో సమర్పించుచున్నారు. కేవలము అహ్మదియ్య సంస్థలోనే హజ్రత్ ఇబ్రాహీమ్ పద్ధతిలో తమ కుమారులకు శిక్షణ ఇచ్చే తండ్రులు ప్రసాదించబడిరి. బాలలు యవ్వనమునకు చేరుకోగానే హజ్రత్ ఇస్మాయిల్ వలె اِفۡعَلۡ مَا تُؤۡمَرُ అనుచు ఇస్లాం సేవ కొరకు తమ జీవితమును ఒక దృఢ సంకల్పముతో అంకితము చేయుచున్నారు.

శ్రోతలారా! ధార్మిక విద్యను పొంది ప్రపంచమునకు మార్గదర్శనము చేయుటకు జీవితాంకిత విశ్వాసులలో ఒక వర్గమును ఏర్పాటు చేయవలెనని పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ ఇట్లు నుడివెను.

(అత్తౌబహ్:122) అనగా విశ్వాసులు మొత్తానికి మొత్తము కలిసికట్టుగా బయలు దేరుట అసాధ్యము. కనుక వారు ధర్మజ్ఞానము పొందుటకు, తన జాతి వారిని జాగరూకులుగా చేయుటకు ప్రతి వర్గము నుండి ఒక పక్షము బయలు దేరవలయును. వారు వారి వైపు తిరిగి వచ్చినప్పుడు బహుశః వారు నాశనము నుండి రక్షింపబడుదురేమో!.

పవిత్ర ఖుర్ఆన్ ఆదేశము మేరకు ధార్మిక విద్య, ఇస్లాం ప్రచారము కొరకు సమర్పితుల ఆధ్యాత్మిక సైన్యమును సిద్ధము చేయుటకు ఈ జీవితాంకితుల విద్యాభ్యాసం, వారి శిక్షణ కొరకు సయ్యద్నా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం క్రీ.శ. 1906లో తాలీముల్ ఇస్లాం పాఠశాలలో "ధార్మిక విభాగము"ను ఏర్పాటు చేసిరి. అనంతరం అది 'మదర్స అహ్మదియ్య' పేరున ఖ్యాతి చెందినది. నేడు 'జామిఅ అహ్మదియ్య' పేరున ప్రపంచ వ్యాప్తముగా పేరు ప్రతిష్టలు పొందినది.


ఈ పవిత్ర విద్యాలయ స్థాపన ముఖ్య ఉద్ధేశము, కారణమునకు గల నేపథ్య భయమును సయ్యద్నా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు వ్యక్త పరచిరి. వారిట్లనిరి.

"మన సంస్థలో గొప్ప వ్యక్తులు మరణించుచున్నారు. గొప్ప విధేయులైన మౌల్వీ అబ్దుల్ కరీమ్ గారు, మౌల్వీ బుర్హానుద్దీన్ గారు జిహ్‌లుమ్ మృతి చెందిరి. ఇటులనే ఇతర చాలా మౌల్వీలు మృతి చెందుచున్నారు. కాని విచారమేమనగా మృతి చెందుచున్న వారి ఉత్తరాధికారులు మాకు కనిపించడం లేదు".

(తారీఖె అహ్మదియ్యత్ సంపుటి 2 పుట 412)

గౌ॥ శ్రోతలారా! ఇమాముజ్జమాన్ ద్వారా స్థాపించబడిన ఈ విద్యాలయపు ఒక ఆసక్తికరమైన దృశ్యమును చూచుటకు రండి! ఇది ఎంత గొప్ప స్థాయి గల విద్యాలయమో, విద్యార్థులు ఎంతటి గొప్ప ఆధ్యాత్మికత కలిగి, దైవ ప్రేమికులుగా





REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL / 2016 / 68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 7. Thursday, 17 FEB 2022 Issue No. 7.

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.575/- (Per Issue: 11/- ) (WEIGHT: 20-50, grms / issue)

యుండిరో తెలియును. హ్రజత్ హాఫిజ్ రౌషన్ అలి రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి.

"ఒక సారి నేనింకా భుజంచలేదు. పాఠము కొరకు నిరీక్షించుచుండగా భోజన సమయము దాటి పోయెను. ఇంతలోనే మా హదీస్ పాఠము మొదలయ్యెను. నేను నా ఆకలిని లెక్క చేయక పాఠములో నిమగ్నమైపోతిని. పాఠము చదువుచున్న విద్యార్థి ధ్వనిని నేను స్పష్టముగా వినుచుంటిని. అంతా చూచుచుంటిని. ఒక్కసారిగా పాఠపు ధ్వని నెమ్మగించెను. నేను జాగరూకునిగా వున్నను నా చెవులు వినకుండా, నేత్రములు చూడకుండా అయిపోయినవి. ఈ స్థితిలో ఒకడు నెయ్యితో చేసిన రొట్టెలు, ఏంచిన మాంసముతో కూడిన, సర్వం సిద్ధం చేసిన భోజనము నా ముందు తీసుకొచ్చి పెట్టెను. నేను ఎంతో అభిరుచితో భుజించడం మొదలు పెట్టినాను. నేను పుష్టిగా భుజించిన తర్వాత ఈ స్థితి మారిపోయినది. అనంతరం నాకు పాఠపు ధ్వని వినిపించడం మొదలైనది. నేను భుజించినట్లు నా శరీరము బరువెక్కినట్లు భావించుచుంటిని. నిజముగా భోజనము చేసిన తార్వత కలిగే ఆనందము, తృప్తి నాకు కలిగెను. వాస్తవానికి నేనెక్కడికి పోలేదు, నేను భుజించుచున్నట్లు నన్నెవరు చూడలేదు". (కలామె అమీర్ పుట 50 31 అక్టోబర్ 1912)

విద్యార్థి ఈ స్థితి ఉపాధ్యాయునికి కూడ తెలిసెను. కనుక హ్రజత్ మౌలానా నూరుద్దీన్ రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి. "నా ఉపన్యాసము జరుగుచుండగా హాఫిజ్ రౌషన్ అలి ఆకాశ బోజనము ఆరగించెను. జాగారములోనే రొట్టెలు, కబాబ్ భుజించెను".

శ్రోతలారా! ఇమాముజ్జమాన్ ద్వారా స్థాపించబడిన ఈ విద్యా విభాగము 'జామిఅ అహ్మదియ్య' రూపంలో పవిత్ర ఖుర్‌ఆన్ ప్రస్తావించిన పవిత్ర వృక్షము వలె తన వేర్లను ప్రపంచములోని వివిధ దేశములలో గట్టిగా స్థాపించుకొనినది. దీని శాఖలు ఆకాశమునకు తాకుచున్నవి. దైవ వాగ్దానము మేరకు تُؤۡتِيۡۤ اُكُلَهَا كُلَّ حِيۡنٍۢ بِاِذۡنِ رَبِّهَا దీని తియ్యని ఫలములతో ప్రపంచము ప్రయోజనము పొందుచున్నది.

శ్రోతలారా! వృక్షము తన ఫలములతో గుర్తించబడును. ఈ జామిఅ నుండి విద్యాభ్యాసం పొందిన పండితులు ప్రపంచములో విప్లవం సృష్టించిరి. యూరప్, అమెరికా, ఆసియా, ద్వీపములలో ఏ భూభాగమును దైవ ఏకత్వ సందేశము అందించనిదే వదలలేదు. వర్తమాన ఖలీఫా దృఢ సహాయకులుగా నుండి ప్రచార, శిక్షణ మైదానములో విజయము, సఫలముతో కూడిన ప్రపంచములోని ఏ జాతిలో లభించని చరిత్ర సృష్టించుచున్నారు. ఈ విద్యాలయము శుభముతో అల్లాహ్ అహ్మదియ్య సంస్థకు విజయము పొందిన సైనికాధిపతుల రూపంలో ఖాలిదీన్‌లను అందించెను. వీరిని సైనికాధిపతులుగా సత్య శత్రువుల ముందు ప్రవేశపెట్టుచు వాగ్దత్త ఖలీఫతుల్ మసీహ్ హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు ఇట్లనిరి.

"హ్రజత్ ఖలీఫతుల్ అవ్వల్ ఖిలాఫత్ కాలములో దాడులు జరుగుచున్నప్పుడు గర్వపడకుము. మీ తలలను (నిదర్శనములతో) విరగ్గొట్టుటకు నా వద్ద ఖాలిద్లు వున్నారని హ్రజత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజియల్లాహు అన్‌హు అనిరి. కాని అప్పుడు నేను తప్ప ఏ ఖాలిద్ లేకుండెను. కానిప్పుడు ఆ ఖాలిద్లు లేరని భావించకుము. ఇప్పుడు మన సంస్థలో అప్పటి కంటే ఎక్కువ ఖాలిద్లు వున్నారు. ఉదా॥ షంస్ గారున్నారు. మౌల్వీ అబుల్ అతా గారున్నారు. అబ్దుర్రహ్మాన్ ఖాదిమ్ గారున్నారు. వీరు శత్రువుల నోరు మూయించే సమాధానములు ఇవ్వగలరు. ఇన్షాఅల్లాహ్. ఇత్తురు కూడ. అల్లాహ్ వీరి కలము, వాక్యములో అధికాధికముగా శుభము కల్గించును". (అల్‌ఫజల్ రబ్వా 15 మార్చి 1957)

గౌ॥ శ్రోతలారా! వాస్తవానికి జీవితాంకితులు, వఖ్ఫె నౌ వారు ఖలీఫాకు గట్టి సహాయకులు. నిజమైన రీతిలో వర్తమాన ఖలీఫాయె వారి త్యాగములు దైవ సన్నిధిలో ఆమోదించబడుటకు మార్గదర్శనము చేయును. నాఢి హృదయమును అనుసరించునట్లు జీవితాంకితులు వర్తమాన ఖలీఫాకు సంపూర్ణ విధేయులుగా నుండవలెను.

జీవితాంకిత నిజమైన భావమును తెలుపుచు హ్రజత్ ఖలీఫతుల్ మసీహుర్రాబె రహ్మహుల్లాహ్ ఇట్లనిరి.

"وَاَرِنَا مَنَاسِكَنَا وَتُبۡ عَلَيۡنَا" భావము జీవితాంకితముతో గట్టి సంబంధము గలది. అంకితము స్వీకరించబడిన తర్వాత ఈ దుఆ నేర్పించెను. నీవు మమ్ములను ఎన్నుకొనినందున మేము నీ కొరకు అంకితమైనాము. కనుక నీవు మమ్ములను సేవకు నియమించుము. ఈ ఈ త్యాగములు చేయమని, ఇవి ఇవి మీ త్యాగస్థానములు మాకు చెప్పుము. తర్వాత మాతో అలసత్వములగును, లోపములగును, నీ ఆదేశమును నీ కోరిక మేరకు పూర్తి చేయలేము. అప్పుడు మమ్ములను క్షమించవలెను. పొరపాట్ల నుండి పదే పదే మమ్ములను క్షమించుము".

(ఖుత్బ ఈదుల్ అజ్‌హియ 5 ఆగస్టు 1987)

శ్రోతలారా! అహ్మదియ్య సంస్థ ప్రపంచవ్యాప్త విజయములకు నిర్వచనమని ఈ ఐదవ ఖిలాఫత్ ఆరంభము నుండే సూచనలిచ్చుచున్నది. ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యతనిచ్చుట గురించి హుజూర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 17 అక్టోబర్ 2014వ తేదీన సంస్థను ప్రత్యేకంగా సూచించుచు ఇట్లనిరి.

"ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యతనిచ్చుటతోనే బైఅత్ ఉద్దేశము పూర్తి అగును. దీని భావమును పొందుటకు ప్రపంచ పనులతో పాటు ధార్మిక విద్యను పొందడం, దానిని ఆచరించడం కూడ తప్పనిసరి. ...గొప్ప ఉద్దేశమును పొందుటకు ఆలోచనను కూడ గొప్పగా చేసుకోవలసిన అవసరమున్నది. స్వార్థము కొరకు కాదు అల్లాహ్ ప్రీతిని పొందుటకు త్యాగము చేయవలెను. ఇస్లాం అందమైన సందేశమును ప్రపంచమునకు అందించు బాధ్యత మనకు అప్పగించబడినది. దీనిని మనము నిర్వర్తించవలెను".

హ్రజత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ వఖ్ఫె నౌ వీరులు అత్యధికంగా, అధిక సంఖ్యలో జామిఅ అహ్మదియ్యలో ప్రవేశము పొంది ధార్మిక అవగాహన, చింతన పొంది దేవుని వైపు ఆహ్వానించు మైదానములో సేవలందించాలని అతి గొప్ప రీతిలో సూచనలిచ్చుచున్నారు. హుజూర్ ఇట్లనిరి.

"ప్రపంచములో ధర్మమును వ్యాపింపజేయుటకు ధార్మిక విద్య అవసరమని నేను మరల సూచించుచున్నాను. ధార్మిక విద్య బోధించు ఉద్దేశముతోనే స్థాపించబడిన సంస్థ ద్వారనే ఈ విద్య ఎక్కువ లభించును. అహ్మదియ్య సంస్థలో ఈ సంస్థ జామిఅ అహ్మదియ్య పేరున గుర్తింపు పొందినది. కనుక నూతన జీవితాంకితులు అధికముగా జామిఅ అహ్మదియ్యలో చేరవలెను."

మరల ఇట్లనిరి.

"జామిఅ అహ్మదియ్యలో ప్రవేశించే వారిలో జీవితాంకితులు అధికముగా యుండవలెను. మన ముందు మొత్తం ప్రపంచపు మైదానము యున్నది. ఆసియా, ఆఫ్రీకా, యూరప్, అమెరికా, ఆస్ట్రేలియా, ద్వీసములు, ప్రతి ప్రాంతమునకు మనము చేరవలెను. ప్రతి ప్రాంతము, ప్రతి ఉపఖండములోనే కాదు, ప్రతి దేశములోనే కాదు, ప్రతి నగరములోనే కాదు, ప్రతి పట్టణములో, గ్రామములో, ప్రపంచములోని ప్రతి వ్యక్తి వరకు ఇస్లాం అందమైన సందేశమును అందించవలసి యున్నది. ఈ కార్యమును కొందరు ప్రచారకులు నిర్వర్తించలేరు".

(ఖుత్బా జుమా 18 జనవరి 2013)

హుజూర్ జీవితాంకితులు ధార్మిక విద్యను పొందవలెనని సూచించుచూనే మరో వైపు ఈ సంతానమును తీర్చిదిద్దవలసిన బాధ్యత గల తల్లిదండ్రులకు గొప్ప శిక్షణనిచ్చే సూచనలు కూడ ఇచ్చుచున్నారు. వారిట్లనిరి.

"ఈ జీవితాంకితులు తెలివి తేటల దశకు చేరినప్పుడు సంస్థ కార్యక్రములలో పాల్గొనునప్పుడు వారు తమను తాము ధార్మిక సేవ కొరకు మాత్రమే సమర్పించవలెనని ఒకే ఒక్క ఆలోచన వారి మెదడులో యుండవలెను. మీ జీవిత ఉద్దేశము ధార్మిక విద్య పొందడమేనని అధికముగా బాలల మెదడులో వేయవలెను. ధార్మిక విద్యాభ్యాసం కొరకు సంస్థ ధార్మిక సంస్థలలో ప్రవేశించుట అనివార్యమని బాలల మెదడులో ఆలోచన కలిగించవలెను. జామిఅ అహ్మదియ్యలో ప్రవేశించు వారి సంఖ్య అధికముగా యుండవలెను". (ఖుత్బా జుమా 18 జనవరి 2013, మస్జిద్ బైతుల్ ఫుతూహ్ లండన్)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz